WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epaperteluguj yothidaily.in
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 59 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | సోమవారం 6 జూలై 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

**విలేకరులు కావలెను**


ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
నపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

## చకచకా నిర్మాణ పనులు



- చకచకా 2 భారీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు
- పూర్తైతే గంట ప్రయాణం 15 నిమిషాల్లోనే
- హైదరాబాద్‌లో తగ్గనున్న ట్రాఫిక్ కష్టాలు
- వేగంగా సాగుతున్న కారిడార్ల నిర్మాణం
- క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్న హెచ్ఎండీఏ అధికారులు
- రెండేళ్లలో నిర్మాణాలు పూర్తిచేస్తామని వెల్లడి
- పూర్తయితే ఉత్తర జిల్లాలకు వేగంగా ప్రయాణం



## అయోధ్య రామమందిర విరాళాల కేసులో దోషులకు కఠిన శిక్ష పడాలి

- అయోధ్య రామ మందిర విరాళాల దుర్వినియోగం కేసు
- బీజేపీ- ఆర్ఎస్ఎస్‌పై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు
- ప్రతిపక్ష నేతల్ని విచారించాలని డిమాండ్ చేస్తున్న వీహెచ్‌పీ

## రెండో దశ అనుమతులు జాప్యం అవుతున్నాయి

### హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుపై కేంద్రమంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి లేఖలు

- గత సమావేశాల్లోని నిర్ణయాలు అమలు కావడం లేదు
- కేంద్రమంత్రులకు రేవంత్ మరోసారి లేఖలు
- గత నెలలో జరిగిన సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు అమలు కావడం లేదన్న సీఎం
- వ్యక్తిగతంగా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి
- మెట్రో మొదటి దశ టేకోవర్, రెండో దశ అనుమతులు జాప్యం అవుతున్నాయి
- మెట్రో రైలు పెండింగ్ అంశాల పరిష్కారానికి జోక్యం చేసుకోవాలి
- తెలంగాణ రాష్ట్రంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మెట్రో రైలు విస్తరణను చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది



హైదరాబాద్

మెట్రో రైల్ ప్రాజెక్టుపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి లేఖలు రాశారు. గత నెలలో జరిగిన సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు అమలు కావడం లేదన్నారు. మెట్రో రైలుపై అధ్యయన బాధ్యతలు ఎస్‌బీఐ క్యాప్స్‌కు అప్పగించాలని సీఎం కోరారు. షరతులు, విధివిధానాలు వెంటనే ఖరారు చేయాలన్నారు. మెట్రో మొదటి దశ టేకోవర్, రెండో దశ అనుమతులు జాప్యం అవుతున్నాయని, వ్యక్తిగతంగా చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రులను సీఎం రేవంత్‌రెడ్డి లేఖల్లో కోరారు. మెట్రో రైలు - మిగతా3లో

## వర్షాకాల వ్యాధుల నివారణకు సీఎంసీ సరికొత్త పద్ధతి

- నాలుగంచెల ప్రణాళికతో ప్రత్యేక యూనిట్
- సైబరాబాద్‌లో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రత్యేక ప్రణాళికలు
- మెట్రోపాలిటన్ సర్వైలెన్స్ యూనిట్ ఏర్పాటు చేసిన మున్సిపల్ కార్పొరేషన్
- ఐదు సూత్రాల కార్యాచరణతో ప్రణాళికల అమలు
- క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేసేలా సన్నాహాలు



హైదరాబాద్

వర్షాకాలం వచ్చిందంటే చాలు దోమల ఉద్ధృతి, కలుషిత నీటి ద్వారా రకరకాల వ్యాధులు ప్రబలుతుంటాయి. గాలిలోని తేమ వల్ల హానికారక క్రిములు వృద్ధి చెందే అవకాశం ఎక్కువ. ఇది మన వ్యాధి నిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈ కాలంలో అంటువ్యాధులు త్వరగా వ్యాప్తి చెందే అవకాశం చాలా ఎక్కువ. వీటిని నివారించేందుకు ప్రభుత్వాలు పలు చర్యలు చేపడుతూ వస్తున్నాయి. తాజాగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అడ్డుకోవడానికి సరికొత్త వ్యూహంతో ముందుకు వచ్చింది. ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రధాన ధ్యేయంగా మెట్రోపాలిటన్ సర్వైలెన్స్ యూనిట్ (ఎంఎస్‌యూ) ను సీఎంసీ అందుబాటులోకి తెచ్చింది. ఈ యూనిట్ నిరంతరం పనిచేస్తూ వ్యాధుల ముప్పును ముందుగానే గుర్తించి తగిన నివారణ చర్యలు - మిగతా3లో



## రామమందిర విరాళాల దోపిడీకి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లే బాధ్యత వహించాలి

- రామాలయ విరాళాల చోరీపై మండిపడ్డ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- ఈ దోపిడీకి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లే బాధ్యత వహించాలని డిమాండ్
- రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ మతాన్ని వాడుకుంటుంది
- ఎస్ఐఆర్, డీలిమిటేషన్‌ను వాడుకుంటూ బీజేపీ సర్కార్ 'ఓట్ చోరీ' చేయడానికి ప్రయత్నిస్తోంది

## గ్యాస్ సరఫరాపై అత్యవసర ఆంక్షలు ఎత్తివేత

- సహజవాయువు సరఫరాపై అత్యవసర ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేత
- హర్మూజ్ జలసంధి మీదుగా ఎల్ఎన్‌జీ నౌకల రాకపోకలు తిరిగి ప్రారంభం
- పశ్చిమాసియా సంక్షోభం కారణంగా మార్చి 9న ఈ ఆంక్షలు విధింపు
- తాజా నిర్ణయంతో పరిశ్రమలు, గ్యాస్ వినియోగదారులకు ఉపశమనం





## హర్మూజ్‌లో ప్రయాణించే నౌకలకు రుసుం..

- హర్మూజ్ జలసంధిలో ప్రయాణించే నౌకలపై సేవా రుసుం వసూలు చేయనున్న ఇరాన్
- అమెరికాతో కుదిరిన 60 రోజుల ఉచిత ప్రయాణ గడువు ముగిశాక ఈ నిర్ణయం అమలు
- ఇవి టోల్ ఫీజులు కావని, భద్రతా సేవల కోసమే వసూలు చేస్తున్నామని వెల్లడి
- తమకు మద్దతిచ్చిన స్నేహ దేశాలకు రుసుములలో ప్రత్యేక రాయితీలు ఇస్తామని ప్రకటన

## రైతుల్లో ఎల్‌నినో టెన్షన్



- నేటితో ముగుస్తున్న ఆరుద్ర కార్తె..
- ఇప్పటివరకు కేవలం 1.94 లక్షల ఎకరాల్లోనే వరిసాగు
- ఇతర పంటలు కూడా అంతంత మాత్రమే
- బావులు, బోర్ల కిందే వరి సాగు.. చెరువులు,కాలువల కింద కదలని నాగళ్లు

హైదరాబాద్

ఖరీఫ్ సీజన్‌కు అత్యంత కీలకంగా భావించే ఆరుద్ర కార్తె ఆదివారంతో ముగుస్తున్నా.. రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో వ్యవసాయ పనులు ఊపందుకోలేదు. వర్షాలు ఓ మోస్తరులో కూడా కురవకపోవడంతో రైతులు వరి నారుమళ్లను సాగు చేసేందుకు ముందుకు రావడం లేదు. కొన్ని జిల్లాల్లో వర్షాలు కురిసినా... అవి సాగుకు సరిపోక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. బావులు, బోర్ల కింద నీటి సౌకర్యం ఉన్న రైతులు మాత్రమే నార్లు పోస్తుండగా, వర్షాధార రైతులు ఇంకా ఎదురుచూపులకే పరిమితమయ్యారు. సాధారణంగా ఆరుద్ర కార్తెలోనే వరి నార్లు వేయడం, నాట్లు ప్రారంభించడం జరుగుతుంది. ఆరుద్ర దాటితే 'కాలం ఎత్తిపోయింది'అనే మాట ఉత్తర తెలంగాణలో ఎక్కువగా వినబడుతుంది. గత సంవత్సరం కూడా వర్షాలు ఆలస్యంగా కురవడంతో జూలై మొదటి వారం తరువాతే వరి నార్లు పోసే ప్రక్రియ వేగం అందుకోగా, ఈసారి మాత్రం ఆ జాడ కనిపించడం లేదు. నార్లు - మిగతా3లో



## ఎన్నికల బరిలోకి ప్రశాంత్ కిశోర్

- బీజేపీ కంచుకోట నుంచి పోటీ
- బీహార్ బంకిపుర్ అసెంబ్లీ ఉపఎన్నికలో పోటీకి దిగుతున్న ప్రశాంత్ కిశోర్
- దశాబ్దాలుగా బీజేపీకి కంచుకోటగా ఉన్న నియోజకవర్గం ఇది
- కిశోర్‌కు మద్దతు ప్రకటించిన కాంగ్రెస్, ఆర్జేడీ నిర్ణయంపై ఉత్కంఠ
- జులై 30న పోలింగ్, ఆగస్టు 3న ఓట్ల లెక్కింపు

# ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ బీరప్ప ఆలయ మల్టీపర్పస్ హాల్‌కు రూ.1.02 కోట్ల మంజూరు**

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి**

తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్:జూలై 5



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ బీరప్ప ఆలయ ప్రాంగణంలోని మల్టీపర్పస్ హాల్ పునర్నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.02 కోట్ల నిధులను మంజూరు చేసింది. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సహకారంతో ఈ నిధులు మంజూరు కావడం పట్ల ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

నిధుల మంజూరు సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఆదివారం బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, బీరప్ప ఆలయ మల్టీపర్పస్ హాల్ పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.02 కోట్ల నిధులు మంజూరు చేయడం ఆనందదాయకమన్నారు. ఈ నిధుల మంజూరుకు సహకరించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కే.ఎం. గౌరీష్, బట్టపాల కృష్ణ, దమ్మని శ్రవణ్, సిద్ధనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, పిట్ల ప్రవీణ్ ముదిరాజ్, కుత్బుల్లాపూర్ కురుమ సంఘం చైర్మన్ బి. నర్సింహా, వైస్ చైర్మన్ బాలరాజ్, నార్లకంటి బాలయ్య, జి. సాయికుమార్, ఎన్. చంద్రశేఖర్, సి. మహేందర్, ఎన్. శంకర్, జి. మధు, ఎన్. జగదీష్, కే. లక్ష్మితో పాటు కురుమ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# అపార్ట్మెంట్ ముందర సంత పెట్టవద్దన్న అపార్ట్మెంట్ వాసులు

**అపార్ట్మెంట్ గేట్లను కూడా వదలకుండా సంత పెడుతున్నా అపార్ట్మెంట్ వాసులు**

**సంతను తొలగించాలని సర్కిల్ , సిఎంసి కార్యాలయంలో ఫిర్యాదు చేశామన్నా అపార్ట్మెంట్ వాసులు**

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జులై 6





నిజాంపేట్ ప్రగతి నగర్ 276 వ డివిజన్ వాసవి కాలనీ ప్రగతి నగర్ స్కూల్ ఆపోజిట్ రోడ్లో ప్రతి ఆదివారం సంత నిర్వహిస్తున్నడంతో అపార్ట్మెంట్ వాసులను తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని గత మూడు నెలలుగా ఇక్కడ సంత పెట్టవద్దని వారిని విజ్ఞప్తి చేస్తున్నామని అయినా వారు వినకపోవడంతో నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయంలో సిఎంసి కార్యాలయంలో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ వాసులు మాట్లాడుతూ ప్రతి ఆదివారం మా అపార్ట్మెంట్ల గేట్ల ముందు సంతలు పెడుతున్నాడంతో మేము బయటికి లోపలికి పోవడానికి కూడా తీవ్ర ఇబ్బంది పడుతున్నామని పని నిమిత్తం బయటికి వెళ్లి పని ముగించుకొని ఇంటికి వస్తే గేటు ముందరనే సంత పెడుతున్నారని తీయమని అడుగుతే గొడవలు పడుతున్నారని తెలిపారు. చిన్న రోడ్డులో సంతలు నడుపుకోవడం వలన ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా ప్రతి వారము సంతకు వచ్చిన వారి మొబైల్ ఫోన్లు ,పర్సులు కూడా దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. ఇక్కడ రద్దీలో మహిళల మెడలలోని గొలుసులు కూడా దొంగతనం జరిగే అవకాశం ఉందన్నారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని సంతను ఇక్కడి నుంచి తొలగించాలని సంత నడుపుకునే వారికి వేడుకున్నమన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించి ఇక్కడ సంతను తీసివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ నివాసతులు మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

## షాబాద్‌లో డి.ఎన్ స్పోర్ట్స్ అండ్ స్టేషనరీ స్టోర్ ప్రారంభం





**యువత కొత్త ఆలోచనలతో వ్యాపార రంగంలో రాణించాలి: ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 5

యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా కొత్త ఆలోచనలు, వినూత్న వ్యాపారాలతో స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. షాబాద్ మండల కేంద్రంలో ఉత్తరాస్‌పల్లి గ్రామానికి చెందిన దినేష్ కుమార్ ఏర్పాటు చేసిన డి.ఎన్ స్పోర్ట్స్ అండ్ స్టేషనరీ స్టోర్ను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో యువ పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. యువతకు అవసరమైన క్రీడా సామగ్రి, స్టేషనరీ వస్తువులు ఒకే చోట అందుబాటులోకి రావడం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. వ్యాపారంలో నాణ్యత, నిజాయితీకి ప్రాధాన్యత ఇస్తే వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించవచ్చని సూచించారు. స్టోర్ యజమాని దినేష్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంస్థ మరింత అభివృద్ధి చెంది విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు మాజీ జెడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, మహాదేవపూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి, ఉత్తరాస్‌పల్లి ఉపసర్పంచ్ హలీం, మాజీ సర్పంచ్ హరినాయక్, యువ నాయకులు సంజీవ్ రెడ్డి, అనుమారి రాజు, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పర్యటనలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు స్వల్ప ప్రమాదం.. వైద్య పరీక్షల అనంతరం కిమ్స్ నుంచి డిశ్చార్జ్





తెలుగు జ్యోతి న్యూస్ కొంపల్లి, జూలై 5

వరంగల్ పర్యటనకు వెళ్తున్న సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు స్వల్ప ప్రమాదానికి గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన పార్టీ నాయకులు ఆయనను హైదరాబాద్‌కు తీసుకువచ్చి కొంపల్లిలోని కిమ్స్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. పరీక్షల అనంతరం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించడంతో ఆయనను డిశ్చార్జ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.ఆర్ వరంగల్ జిల్లా కన్నెపల్లి రిజర్వాయర్ పర్యటనకు కుత్బుల్లాపూర్ నుంచి బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ , ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. ఈ క్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా వివేరా హోటల్ సమీపంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు స్వల్ప ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో వెంటనే ఆయనను హైదరాబాద్‌కు తరలించి, కొంపల్లిలోని కిమ్స్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య బృందం ఎమ్మెల్సీ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి ఎలాంటి ఆందోళన అవసరం లేదని, కొద్ది రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని సూచించింది. అనంతరం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌తో కలిసి ఆసుపత్రి నుంచి వెళ్లిపోయారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ప్రగతి నగర్ 276వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సర్ అవగాహన సదస్సు పాల్గొన్నా కొలన్ హనుమంత్ రెడ్డి





**సర్ పై బి ఎల్ ఎ లకు దిశా నిర్దేశం చేసిన కొలన్ హనుమంత్ రెడ్డి**

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూలై 5

నిజాంపేట్ ప్రగతి నగర్ 276వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి (తాతి రెడ్డి) కార్యాలయంలో కాలనీలో ప్రజలతో కలిసి నిర్వహించిన సర్ అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం కావాలంటే బి ఎల్ ఎ లు కీలక పాత్ర పోషించాలని, ప్రతి బూత్ స్థాయిలో సమర్థవంతంగా పనిచేస్తూ పార్టీని బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. అలాగే పార్టీలో నిబద్ధతతో, కష్టపడి పనిచేసే కార్యకర్తలకే తగిన గుర్తింపు లభిస్తుందని, ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సర్ లో ఓటు ఎంట్రీ చేసుకునే విధంగా చూడాలన్నారు. ఏ ఒక్క ఓటు కూడా మిస్ కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ 276వ డివిజన్ అధ్యక్షులు బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి (తాతిరెడ్డి) , బాచుపల్లి డివిజన్ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి , మేడ్చల్--మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మౌళేశ్వర్ రావు , స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కె. ప్రవీణ్(లడ్డూ), మేడ శ్రీనివాస్, గూడూరు మురళి కృష్ణ, మద్ది నారాయణరెడ్డి, మలికార్జున ,చంద్రకళ ,నాగరాణి, సంతోష్, రహీమ్ భాయ్, శేఖర్, కంకయా, మిట్టు, వాజిద్, బసీర్ కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చందానగర్ ఘనంగా ఆర్ కె కలెక్షన్స్ లేడీస్ వస్త్ర వ్యాపార సంస్థ ప్రారంభం..




తెలుగుజ్యోతి,శేరిలింగంపల్లి జులై 5:

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం లో ఆర్ కె కలెక్షన్స్ లేడీస్ వస్త్ర వ్యాపార కేంద్రం ను ఆదివారం రోజు ఉదయం ఘనంగా ప్రారంభించారు. నూతన బ్రాంచి ని ఆర్ కె కలెక్షన్స్ అధినేతల చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఆరంభించిన సందర్భంగా యాజమాన్యం, సెల్స్ ప్రతినిధులు మాట్లాడుతూ మహిళలకి అన్ని రకాల ఆధునిక చీరలు అందుబాటులో లేటెస్ట్ డిజైన్లు అందించడం మా ఆర్ కె కలెక్షన్స్ ప్రత్యేకత అని ఓపెనింగ్ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు మీకు అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని మహిళలు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఆదివారం రోజు కావడం తో మహిళలు పెద్ద ఎత్తున షాప్ కి విచ్చేసి తమకి కావలసిన ఆధునిక డిజైన్ చీరలను పెద్ద ఎత్తున ఖరీదు చేశారు.

# శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న బి.ఆర్.ఎస్ రాష్ట్ర యువ నాయకులు చింత సాయినాథ్.




తెలుగు జ్యోతి న్యూస్ 6 జూలై
సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం గంగారం గ్రామంలో శ్రీ అంజనేయ స్వామి ఆలయ ప్రతిష్టాపన మహోత్సవాలు జులై 3 నుంచి 5 వ తేదీ వరకు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ఆధ్యాత్మిక, వైదిక కార్యక్రమాలు, గణపతి పూజ, హోమాలు, యాగాలు, ప్రతిష్టాపన మహోత్సవం, మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.
ఈ పుణ్య కార్యక్రమములో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు బి ఆర్ ఎస్ రాష్ట్ర యువ నాయకులు చింత సాయినాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామ యువకులు, భక్తులు, చింత సాయినాథ్ కు ఘన స్వాగతం పలికి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం చింత సాయినాథ్ ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి ప్రత్యేక పూజలో పాల్గొని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని శ్రీ ఆంజనేయస్వామిని ప్రార్థించారు. గ్రామంలో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, సమాజంలో అధ్యాత్మిక చైతన్యం, ఐక్యత పెంపొందించడంలో ఆలయ ల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతా సాయినాథ్ తో పాటు, ఎం విటల్ మండల పార్టీ అధ్యక్షులు, పి గోవర్ధన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి, అంజిరెడ్డి మాజీ ఎంపిటిసి సభ్యులు, శివరాజ్ గౌడ్ మాజీ సర్పంచ్, శేఖర్ ఉపసర్పంచ్, నాయకులు నరసింహారెడ్డి, సద్దాం, రాజు నాగేంద్ర వినోద్ గ్రామ సర్పంచ్, ఆంజనేయులు, చంద్రయ్య మాజీ సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేసినారు.

## మహాసభ నిర్వహించిన జన విజ్ఞాన మండల కమిటీ



నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూలై 5

నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ సుందరయ్య భవన్ లోజన విజ్ఞాన వేదిక బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో జన విజ్ఞాన వేదిక కార్యాలయంలో బాచుపల్లి మండల మహాసభ ఆదివారం వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా వరప్రసాద్ రావుల ,జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మరియు జె వి వి మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే బురాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ప్రజలకు సైన్స్ పట్ల విశ్వసనీయత కోసం శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని విస్తృతమైన ప్రచారం చేయవలసిన అవసరం ఉందని చెప్పారు. ముఖ్యంగా విద్యార్థులలో శాస్త్రీయ అవగాహన కలిగించే కార్యక్రమాలు విద్యాసంస్థల దగ్గరికి వెళ్లి సైన్స్ ప్రచార ప్రాముఖ్యత తెలియజేయాలన్నారు. శాస్త్రీయ సమాజమే నిజమైన మానవ సమాజమని తెలియజేశారు. గత మహాసభ నుండి ఈ మహాసభ వరకు నిర్వహించిన సైన్స్ కార్యక్రమాల పై పాల్గొన్న ప్రతినిధులు మాట్లాడారు. అనంతరం మహాసభ ఏకగ్రీవ ఆమోదంతో 23 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జి అనంత కుమార్, ప్రధాన కార్యదర్శిగా కే శంకరరావు, కోశాధికారిగా డాక్టర్ ప్రశాంత్ నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించారు. రాబోయే కాలంలో బాచుపల్లి మండలం మరియు పరిసర ప్రాంతాలలో ప్రజలకు మరింత చేరువగా ప్రజాసైన్స్ కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు.

## సర్ ప్రక్రియలో ప్రజలకు సహాయం కోసం క్యాంప్ ఏర్పాటు చేయడం అభినందనీయం.






టీజీఐఐ సీ చైర్ పర్సన్ శ్రీమతి తూర్పు నిర్మల జగ్గారెడ్డి.
తెలుగు జ్యోతి న్యూస్ 6 జూలై సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో 24, 26 వ వార్డుల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో సర్ ప్రక్రియలో ప్రజలకు సహాయం చేసేందుకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రెండు రోజులపాటు కొనసాగిన ఈ క్యాంపులో 1500 కు పైగా ఓటర్లకు మ్యాపింగ్ తో ప్రక్రియను పూర్తి చేశారు. ఈ శిబిరాన్ని ఆదివారం టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి సందర్శించారు. పూర్తిచేసిన ఫారాలను మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీమతి తూర్పు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సర్ ప్రక్రియ పైన, మ్యాపింగ్ ఎలా చేయాలో తెలియని వారికోసం ప్రత్యేకంగా క్యాంప్ ఏర్పాటు చేసి సహాయం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ క్యాంప్ ఏర్పాటుచేసిన సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్.కె షఫీ ఆఫీస్ ను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో (బి ఎల్ ఓ) లతో పాటు, మహమ్మద్ కుతుబుద్దీన్, షేక్ రఫీ, మాజీ కౌన్సిలర్ కాజా, జహీర్, అజ్జు, జావేద్, హూ జఫ్ఫా, జాహీద్, అడ్డు, ఇఫ్తేకర్, రాహు, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో అంగన్వాడి టీచర్ పోస్టులకు నోటిఫికేషన్.

తెలుగు జ్యోతి న్యూస్ 6 జూలై సంగారెడ్డి ప్రతినిధి.



సంగారెడ్డి జిల్లాలో అంగన్ వాడిలో కొలువుల జాతర మొదలైంది. జిల్లాలో ఖాళీగా ఉన్న 92 అంగన్వాడీ టీచర్, ఖాళీగా ఉన్న ఆయా పోస్టుల భర్తకి నోటిఫికేషన్ విడుదల కాగా, ఈనెల 17 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని జిల్లా సంక్షేమాధికారి లలిత కుమారి తెలిపారు. అర్హులైన మహిళలు అధికారిక వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయా పోస్టు గిరిజన ప్రాంతాల్లో మాత్రమే ఖాళీగా ఉన్నట్లు వెల్లడించారు. రేపటి నుంచి ఆన్లైన్లో అప్లై చేసుకోవచ్చన్నారు.

## చేగూరులో మినీ స్టేడియం, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని మంత్రి వాకిటి శ్రీహరికి



వినతి పత్రం అందజేసిన మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్, చేగూర్ గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం
తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 5

నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో మినీ స్టేడియం, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి మాజీ ఎంపీపీ, యం శివశంకర్ గౌడ్, చేగూర్ సర్పంచ్ మంకాల శ్రీశైలం వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ గొర్ల పల్లి అశోక్, బుగ్గోనీగూడ గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య, నందిగామ మండల ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఆవుల మంద శివశంకర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడా మౌలిక వసతులు ఎంతో అవసరమని పేర్కొన్నారు. చేగూరులో మినీ స్టేడియం, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తే యువతకు క్రీడల్లో రాణించే అవకాశాలు మెరుగుపడటంతో పాటు వ్యాయామం చేసే సౌకర్యం కూడా కలుగుతుందని వివరించారు. ఈ మేరకు గ్రామ ప్రజల ఆకాంక్షలను మంత్రి దృష్టికి త

## సంగారెడ్డి జిల్లా రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ సమీక్ష సమావేశం జరిగింది.

రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ జిల్లా ప్రెసిడెంట్ ఎల్లయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.
తెలుగు జ్యోతి న్యూస్ 6 జులై సంగారెడ్డి ప్రతినిధి.




సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ కార్యాలయంలో ఈరోజు జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో చర్చించిన విషయాలు ఈ మధ్యకాలంలో రిటైర్డ్ అయినా ఆఫీసర్స్ కు మన ఏమైనా బిల్స్ పెండింగ్లో ఉంటే గ్రూపులో గాని నేరుగా అధ్యక్షుల వారి దృష్టికి తీసుకురావలసిందిగా తెలియజేశారు. మరియు క్యాంటీన్, డిజిటల్ కార్డు, స్టేట్ తరపున ఐడి కార్డుల, గురించి కూడా చర్చించడం జరిగింది. స్టేట్ ,అండ్ క్యాంటీన్ కార్డుల గురించి అప్లై చేయాలని వారు కోరినట్టు తెలియజేశారు. ఇట్టి సమావేశానికి ప్రధాన కార్యదర్శి మహేష్, జెయింట్ సెక్రెటరీ ఏ ప్రభాకర్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి, మెంబర్స్ మల్లికార్జున్, జాంగిర్, ఈశ్వరయ్య మాణిక్ రెడ్డి జయప్రకాష్ బసవరాజ్ బక్కప్ప ఇంకా ఇతర మెంబర్స్ కూడా ఇట్టి సమావేశానికి హాజరై పాల్గొన్నారు. ఈ విషయాన్ని రిటైర్డ్ పోలీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య ఓ ప్రకటనలో తెలియజేసినారు.

## టి ఆర్ పి సమర బేరీకి తరలిన నాయకులు




తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి జులై 5:

తెలంగాణ రాజ్యాధికార పార్టీ భువనగిరి లో తలపెట్టిన రాజ్యాధికార సమర బేరి సభ కు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో మియాపూర్ ఆల్విన్ కాలని పార్టీ ఆఫీస్ నుండి బారి సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ఇన్నాళ్ళు అగ్ర కులాలదే పెత్తనం ఉండేదని, ఇప్పుడు ఆ పెత్తనం ఇక సాగదన్నారు. బిసి ల కోసం తీన్ మార్ మల్లన్న ఆధ్వర్యంలో ఏర్పాటైన రాజ్యాధికార పార్టీ రాజ్యాధికారశీ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఓట్లు మనవే సీట్లు మనవే అనే స్లోగన్ తో ముందుకు వెళ్తున్నామని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా బీసీలు ఉప్పెనలా కదిలి వస్తున్నారని తెలిపారు. సమరభేరి సభను జయప్రదం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సలహా దారుడు ఆర్.కే. సాయన్న ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మింగనీ నర్సింగ్ ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు బండారి విజయ లక్ష్మీ, వివిధ డివిజన్ ల అద్యక్షులు వాసుకి, నీల వేణి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చింతల్‌లో ప్రణాధారా చిల్డ్రన్స్ హాస్పిటల్ -- నైరా ఫెర్టిలిటీ సెంటర్ ఘన ప్రారంభోత్సవం

హైదరాబాద్ జులై 05 (తెలుగు జ్యోతి ప్రతినిధి)

చింతల్ బస్ స్టాప్ సమీపంలో ప్రణాధారా చిల్డ్రన్స్ హాస్పిటల్ మరియు నైరా ఫెర్టిలిటీ సెంటర్ సంయుక్తంగా నూతన వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తూ ఆదివారం ఘనంగా ప్రారంభం కానున్నాయి. చిన్నారుల వైద్యం, మహిళల ఆరోగ్యం, సంతానలేమి సమస్యలకు ఆధునిక వైద్య సేవలు ఒకే వేదికపై అందించాలనే లక్ష్యంతో ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కు ముఖ్య అతిథిగా డాక్టర్ ప్రీతి రెడ్డి హాజరై ఆసుపత్రిని ప్రారంభించారుఆధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యుల సేవలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణతో పాటు ఫెర్టిలిటీ చికిత్సలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది. చింతల్, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్, సూరారం, బాచుపల్లి తదితర పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రధాన లక్ష్యమని వివరించారు. ఈ సందర్భంగా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆసుపత్రి యాజమాన్యం కోరింది. ఆసుపత్రికి సంబంధించిన వివరాల కోసం 888 555 3678, 888 555 4678 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.



# సత్యభామగా శ్రీహారిత.. శ్రీకృష్ణుడిగా షోడశి అలరింపు

హైదరాబాద్ జులై 05 (తెలుగు జ్యోతి ప్రతినిధి)

తెలుగు సాంప్రదాయ నృత్యరూపకాలలో విశిష్ట స్థానాన్ని సంపాదించిన భామాకలాపం ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలో శ్రీహారిత సత్యభామ పాత్రలో తన అద్భుత అభినయంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయగా, షోడశి శ్రీకృష్ణుడి పాత్రలో తన నాట్య నైపుణ్యంతో ప్రత్యేక ప్రశంసలు అందుకుంది. ఈ ఇద్దరు కళాకారిణులు డా. చింత శివ ఆదినారాయణ గారి శిష్యులు కాగా, భారతి కూచిపూడి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నారు. అదేవిధంగా వీరు ప్రముఖ నాట్యాచార్యులు డా. పసుమర్తి శేషుబాబు గారి వృత్తిపరమైన మార్గదర్శకత్వంలో మరింత మెరుగైన శిక్షణను అభ్యసిస్తున్నారు. భామాకలాపం ద్వారా సత్యభామ పాత్రలో గర్వం, ప్రేమ, విరహవేదన వంటి భావాలను శ్రీహారిత హృద్యంగా ఆవిష్కరించగా, శ్రీకృష్ణుడి పాత్రలో షోడశి తన భావప్రకటనతో ప్రదర్శనకు జీవం పోశారు. సాంప్రదాయ వేషధారణ, సంగీతం, భావ వ్యక్తీకరణలతో కూడిన ఈ నృత్య ప్రదర్శన తెలుగు సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించింది. కళారసికులు ఈ ప్రదర్శనను అభినందిస్తూ ఇటువంటి కార్యక్రమాలు యువతలో సాంప్రదాయ కళల పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం





విజయవంతంగా ముగియగా, కళాకారిణులకు ఘనాభినందనలు వెల్లువెత్తాయి.

# రవీంద్రభారతిలో నృత్య సరస్వతి అవతారం... కూచిపూడి రంగప్రవేశంలో విశ్వరూపం చూపిన వైష్ణో తుమ్మల







హైదరాబాద్ జులై 05 (తెలుగు జ్యోతి (

కళ అనేది కేవలం అభ్యాసంతో కాదు... అంకితభావం, క్రమశిక్షణ, గురుభక్తి కలిసినప్పుడు అది ఆరాధనగా మారుతుంది. అలాంటి ఆరాధనకు సజీవ రూపంగా ఆదివారం రవీంద్రభారతి వేదికపై జరిగిన కూచిపూడి రంగప్రవేశ మహోత్సవంలో శిష్యురాలు వైష్ణో తుమ్మల తన అసామాన్య నృత్య ప్రదర్శనతో కళాభిమానులను మంత్రముగ్ధులను చేసింది. ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యులు పసుమర్తి వెంకటేశ్వర శర్మ మార్గదర్శకత్వంలో ఎన్నో సంవత్సరాలుగా సాగిన సాధనకు ఈ రంగప్రవేశం అద్భుతమైన ఆరంభంగా నిలిచింది. వేదికపై ఆమె ప్రదర్శించిన ప్రతి నృత్యాంశం శాస్త్రీయత, భావవ్యక్తీకరణ, లయ, నృత్తం, నాట్యం, అభినయాల సమ్మేళనంగా ప్రేక్షకుల ప్రశంసలను అందుకుంది. ప్రదర్శన ప్రారంభం నుంచి ముగింపు వరకు ఎక్కడా అలసటకు తావివ్వకుండా అత్యంత ఆత్మవిశ్వాసంతో, హుందాతనంతో ఆమె చేసిన నిరంతర నాట్య ప్రదర్శన సభికులను మరో లోకానికి తీసుకెళ్లింది. ప్రతి అంశం ముగిసినప్పుడల్లా రవీంద్రభారతి కరతాళధ్వనులతో మార్మోగింది. శిష్యురాలి ప్రతిభను చూసిన గురువు పసుమర్తి వెంకటేశ్వర శర్మ ఆనందోద్వేగానికి లోనయ్యారు. తన శిక్షణకు ఇంతటి ప్రతిఫలం దక్కిందనే సంతృప్తితో ఆమెను ఆశీర్వదిస్తూ, కూచిపూడి కళారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కుమార్తె కళాప్రస్థానంలో అత్యంత విలువైన ఈ మైలురాయిని చూసిన తల్లిదండ్రులు ఆనందభాష్పాలు పెట్టారు. వారి ఎన్నో ఏళ్ల కల నెరవేరిన ఈ అపూర్వ ఘట్టం కుటుంబ సభ్యులను భావోద్వేగానికి గురి చేసింది. కార్యక్రమానికి హాజరైన ప్రముఖ కళాకారులు, నాట్య గురువులు, సాంస్కృతికవేత్తలు, కళాభిమానులు వైష్ణో తుమ్మల ప్రతిభను కొనియాడుతూ, ఆమె భవిష్యత్తులో తెలుగు కూచిపూడి కళా వైభవాన్ని ప్రపంచ వేదికలపై చాటిచెప్పే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రంగప్రవేశం అంటే వేదికపై తొలి అడుగు మాత్రమే కాదు... గురువు తపస్సుకు, శిష్యురాలి సాధనకు, తల్లిదండ్రుల విశ్వాసానికి లభించిన మహోన్నత ఫలితం అని వైష్ణో తుమ్మల తన అద్భుత ప్రదర్శనతో నిరూపించింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి వాకటి శ్రీహరి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**అప్పారెడ్డిగూడ యాదయ్య కూతురు సౌజన్య రాఘవేంద్ర గౌడ్ నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి వాకటి శ్రీహరి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**పాల్గొన్న కొత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 5

నందిగామ మండల పరిధిలోని అప్పారెడ్డిగూడ గ్రామానికి చెందిన నవపేట యాదయ్య గౌడ్ కుమార్తె సౌజన్య -- రాఘవేంద్ర గౌడ్ వివాహ వేడుక షాద్‌నగర్‌లోని రెడ్ రోజ్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు రాష్ట్ర మంత్రి వాకటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో కళకళలాడాలని ఆకాంక్షించారు.
వివాహ వేడుకలో వధూవరుల కుటుంబ సభ్యులతో మంత్రి, ఎమ్మెల్యే ఆప్యాయంగా ముచ్చటించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన దంపతులకు జ్ఞాపికను అందజేసి, సంతోషకరమైన వైవాహిక జీవితం గడపాలని ఆశీర్వదించారు. ప్రముఖ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో వివాహ వేడుక ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు



కొమ్ము కృష్ణ, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్, కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్, అప్పారెడ్డిగూడ వార్డు సభ్యుడు నవపేట తేజ గౌడ్, పలువురు సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్‌కు మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జన్మదిన శుభాకాంక్షలు



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 5

కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే సుదర్శన్ గౌడ్‌ను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి జే సుదర్శన్ గౌడ్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న నాయకులకు కాంగ్రెస్‌లో తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే సుదర్శన్ గౌడ్ మరిన్ని విజయాలు సాధిస్తూ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు ఘనంగా శుభాకాంక్షలు తెలియజ

## తిమ్మాపూర్ గ్రామంలో ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా చర్యలు తీసుకోవాలి





**ఇంటింటి పంపిణీని పరిశీలించిన తాజా మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 5

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ప్రతి అర్హత కలిగిన ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తిమ్మాపూర్ మూడో వార్డు మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్‌లో జరుగుతున్న ఇంటింటి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడిన కోస్గి శ్రీనివాస్, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, వేగవంతంగా ఫారాల పంపిణీ పూర్తి చేయాలని కోరారు. ఒక్క అర్హ ఓటరు కూడా ఎన్యూమరేషన్ ప్రక్రియకు దూరం కాకుండా ప్రతి ఇంటికి చేరుకుని ఫారాలను అందజేయాలని, అవసరమైన చోట ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియను అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన ప్రెసిడెంట్ కోస్గి యాదయ్య, కోస్గి దశరథ్, బీఎల్ఓ సునీత, పట్నం చంద్రయ్య, కోస్గి జంగయ్య, కోస్గి రాజు, బూరుగుల జంగయ్య, కోస్గి యాదమ్మ, పట్నం కమలమ్మ, కోస్గి మహేష్, కోస్గి బాలు, కోస్గి శ్రీనివాస్, చిన్న, కోస్గి జనార్ధన్, జి. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఎల్ సి శంబిపూర్ రాజును పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు.

**బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి.**

**తెలంగాణ ఉద్యమ నాయకులు వెంకటేష్ గౌడ్.**

తెలుగు జ్యోతి న్యూస్ 6 జులై
సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.





ఎమ్మెల్సీ శంబిపూర్ రాజును పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

ఎం ఎల్ సి శంబిపూర్ రాజు ను పరామర్శించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, తెలంగాణ ఉద్యమ నేత జిన్నారం వెంకటేష్ గౌడ్. ఈమధ్య ప్రమాదంలో ఎమ్మెల్సీ షంబీపూర్ రాజుకు గాయాలు కావడంతో హైదరాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిర్వహించుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న , బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, తెలంగాణ ఉద్యమ నేత జిన్నారం వెంకటేష్ గౌడ్ లు కిమ్స్ ఆస్పత్రికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు, పరామర్శించినారు. తొందరగా ఆరోగ్య పరిస్థితి మెరుగుపడాలని కోరుకున్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# సిద్ధాపూర్ డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా బీజేపీ భారీ ధర్నా

## సీఎం, ఎమ్మెల్యే దిష్టిబొమ్మల దహనయత్నం అడ్డుకున్న పోలీసులు

## ధర్నాలో పాల్గొన్న బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి









**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 5**

కొత్తూర్ మండల పరిధిలోని సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తూర్ మండల కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షుడు అత్తాపురం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక రైతులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎస్టీఎం మోర్చా అధ్యక్షుడు మోహన్ సింగ్ నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొని నిరసనకు సంఘీభావం తెలిపారు. సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు వల్ల పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్యం, భూగర్భ జలాలు, వ్యవసాయ భూములు తీవ్రంగా దెబ్బతింటాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ధర్నా అనంతరం రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే దిష్టిబొమ్మలను దహనం చేసేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రయత్నించారు. అయితే ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీసులు జోక్యం చేసుకుని దిష్టిబొమ్మల దహనాన్ని అడ్డుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా పోలీసులకు, బీజేపీ నాయకులకు మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను కొనసాగించారు. ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల అభిప్రాయాలను పూర్తిగా పక్కనపెట్టి సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రయత్నించడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. పచ్చని పంట పొలాల మధ్య చెత్త నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడటమే కాకుండా, రైతుల జీవనాధారం దెబ్బతింటుందని పేర్కొన్నారు. స్థానికుల అభిప్రాయాలను గౌరవిస్తూ ప్రభుత్వం వెంటనే డంపింగ్ యార్డు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆందోళనలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే బీజేపీ ఆధ్వర్యంలో గ్రామాల వారీగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోరాట కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రజల పక్షాన చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మోహన్ సింగ్ నాయక్ మాట్లాడుతూ, పర్యావరణానికి ముప్పు కలిగించే ఎలాంటి నిర్ణయాన్నీ ప్రజలు అంగీకరించబోరని అన్నారు. గ్రామాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, బావండ్ల మాణిక్యం, సుధాకర్ అప్ప, మండల ప్రధాన కార్యదర్శి వన్నం శ్రీనివాస్, జి. శ్రీధర్ ఆచారి, షాద్‌నగర్ టౌన్ ఉపాధ్యక్షుడు అల్లం అనిల్ గౌడ్, పవన్ కుమార్ రెడ్డి, వన్నం జంగయ్య, కొండల ఆచారి, బి. నరసింహ, గోవర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వన్నం యాదయ్య, వన్నం ప్రభాకర్, వన్నం రామ్, పాముల మురళి, మధు, బి. సురేష్, జి. శివ, బడుక శేఖర్, పిపల చిన్నా, జి. సత్యం, కే. నరేష్, బి. శివ, జి. మోహన్, నరేష్, వడ్డే మల్లేష్, గూని మహేష్, గూని నవీన్‌తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సిద్ధాపూర్, కొత్తూర్ మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజర్నలిస్టులకు పింఛను,ఇళ్లు ఎంతో అవసరం...





**హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ బిబిడ్స్ తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో టీ.జే.ఏ. రాష్ట్ర అధ్యక్షుడు కే వి రమణారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి.రాష్ట్ర జర్నలిస్టుల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు**

**హైదరాబాద్ జులై 05( తెలుగు జ్యోతి )**

జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు, మీడియా యాజమాన్యాలు, పాత్రికేయ సంఘాలు సమన్వయంతో పనిచేయాలని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని అబిడ్స్ లో గల తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో టీ.జే .ఏ. రాష్ట్ర అధ్యక్షుడు కే వి రమణారావు అధ్యక్షతన జరిగినరాష్ట్ర జర్నలిస్టుల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. నిజాయితీ, నిబద్ధతతో వార్తలను ప్రజలకు అందించే పాత్రికేయుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా జర్నలిస్టులు తమ నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవాలని సూచించారు. జర్నలిస్టులకు ఆరోగ్య బీమా, గృహ వసతి, పెన్షన్, ప్రమాద బీమా వంటి సంక్షేమ పథకాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలని కోరారు. రైల్వే పాసుల పునరుద్ధరణ అంశాన్ని మళ్లీ కేంద్రం దృష్టికి తీసుకెళ్తా...జర్నలిస్టులకు గతంలో అమలులో ఉన్న రైల్వే ప్రయాణ రాయితీ పాసుల పునరుద్ధరణ అంశాన్ని మరోసారి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ హామీ ఇచ్చారు. రాష్ట్ర జర్నలిస్టుల కార్యవర్గ సమావేశంలో మాట్లాడిన ఆయన, ఈ అంశాన్ని గతంలోనూ కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. జర్నలిస్టుల వృత్తిపరమైన అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే పాసులసౌకర్యాన్నిపునరుద్ధరించాలని మరోసారి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తానని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి వృత్తిపరమైన సౌకర్యాల కోసం తనవంతు కృషి కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన జర్నలిస్టు ప్రతినిధులు తమ సమస్యలు, సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంఘటితంగా కృషి చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర టీజెఏ అడ్వయిజరి కమిటీ చైర్మెన్ ఉప్పల లక్ష్మణ్ మాట్లాడుతూ... టి జే ఏ కు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందని, అన్ని జిల్లాలో అక్రిడిటేషన్ కమిటీలు వేశామని, డిఎంఏసీ. కమిటీలు జిల్లాలో టి జే ఏ సభ్యత్వం పెంచాలన్నారు. టి జే ఏ ను ప్రభుత్వం గుర్తించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. టీ జే ఏ రాష్ట్ర అధ్యక్షుడు కే.వి. రమణారావు మాట్లాడుతూ 12 సంవత్సరాల పోరాటం ఫలించి కాంగ్రెస్ ప్రభుత్వం టీ జే ఏ కు అక్రిడేషన్ కమిటీలలో స్థానం కల్పించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు వివిధ జిల్లాలనుండి వచ్చిన జర్నలిస్టులతో మాట్లాడి వారి సమస్యలపై పరిష్కార దిశగా పని చేస్తామని తెలిపారు. రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ వచ్చేలా చేస్తున్నాం అన్నారు. సమిష్టి కృషి వల్ల ప్రభుత్వం టి జే ఏ ను గుర్తించిందన్నారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యలను తమ దృష్టికి తేవాలన్నారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీల సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎన్ యూ జే (ఐ) కృషి చేస్తుందని ఎన్ యూ జే (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు ఉక్కల్కర్ రాజేందర్ నాథ్ మాట్లాడుతూ అన్నారు. జర్నలిస్ట్ రైల్వే పాస్ ల గురించి పలుమార్లు కేంద్రం మంత్రుల దృష్టికి తీసుకెళ్ళాం అన్నారు. టి జే ఏ అక్రిడిటేషన్ జిల్లా కమిటీలకు పలు సూచనలు చేసారు. టి జే ఏ కు తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు ఇచ్చినందుకు సీఎం.రేవంత్ రెడ్డి కి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, టి జే ఏ కు ప్రభుత్వ గుర్తింపు కోసం సహకారం అంధుబచిన హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ నిజమోద్దీన్ మాట్లాడుతూ...జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి ఉంటుందన్నారు. తెలంగాణ తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్. ఏ ఎస్ రావు జర్నలిస్తుల సంక్షేమం పై మాట్లాడారు. ఈ సమావేశంలో ఎన్ యూ జే (ఐ )కార్యవర్గ సభ్యుడు ధన్నారపు రాజలింగం, టిజేఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీ, టి జేఏ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు ఖాసీం, కార్యదర్శి నాగస్వామి, కోశాధికారి ఖలీల్ అహ్మద్, టి జే ఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు చింతల నీలకంఠం, పలు జిల్లాల డిస్ట్రిక్ట్ అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు. పూర్వ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను సన్మానిస్తున్న ఉప్పల లక్ష్మణ్, రమణారావు, రాజేందర్ నాథ్

## శిల్పకళా వేదికలో అయతి మాగేష్ భరతనాట్య అరంగేట్రం.





**తెలుగుజ్యోతి మాదాపూర్, జూలై 5 :**

భరత అరంగం డాన్స్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రముఖ నృత్య గురువు ప్రేమని తనన్ పర్యవేక్షణలో యువ నర్తకి అయతి మాగేష్ భరతనాట్య అరంగేట్రం హైటెక్ సిటీలోని శిల్పకళా వేదికలో కన్నుల విందుగా సాగింది. అయతి మాగేష్ తన అరంగేట్ర ప్రదర్శనలో నవరసాలను అద్భుతంగా ఆవిష్కరించి, హావభావాలు, అభినయం, లయబద్ధమైన నృత్యంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమానికి నృత్యాభిమానులు, కళాప్రియులు పెద్ద సంఖ్యలో హాజరై అయతి ప్రదర్శనను ఆస్వాదించారు. ఈ సందర్భంగా నృత్య గురువు ప్రేమని తనన్ మాట్లాడుతూ.. తమిళనాడులోని దేవాలయాల్లో ఆవిర్భవించిన భరతనాట్యం ప్రపంచంలోని అత్యంత ప్రాచీనమైన, సుందరమైన శాస్త్రీయ నృత్య కళారూపాల్లో ఒకటన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ణ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక డైరెక్టర్ , ప్రముఖ నృత్య గురువు డాక్టర్ స్మిత మాధవ్ తో పాటు పలువురు ప్రముఖులు, కళాకారులు, నృత్యాభిమానులు పాల్గొని అయతి మాగేష్ కు అభినందనలు తెలియజేశారు.

## ప్రగతి నగర్ 276వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సర్ అవగాహన సదస్సు

## పాల్గొన్నా కొలన్ హనుమంత్ రెడ్డి





**సర్ పై బి ఎల్ ఎ లకు దిశా నిర్దేశం చేసిన కొలన్ హనుమంత్ రెడ్డి**

**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూలై 5**

నిజాంపేట్ ప్రగతి నగర్ 276వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి (తాతి రెడ్డి) కార్యాలయంలో కాలనీలో ప్రజలతో కలిసి నిర్వహించిన సర్ అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం కావాలంటే బి ఎల్ ఎ లు కీలక పాత్ర పోషించాలని, ప్రతి బూత్ స్థాయిలో సమర్థవంతంగా పనిచేస్తూ పార్టీని బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. అలాగే పార్టీలో నిబద్ధతతో, కష్టపడి పనిచేసే కార్యకర్తలకే తగిన గుర్తింపు లభిస్తుందని, ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సర్ లో ఓటు ఎంట్రీ చేసుకునే విధంగా చూడాలన్నారు. ఏ ఒక్క ఓటు కూడా మిస్ కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ 276వ డివిజన్ అధ్యక్షులు బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి (తాతిరెడ్డి) , బాచుపల్లి డివిజన్ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి , మేడ్చల్--మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మౌళేశ్వర్ రావు , స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కె. ప్రవీణ్(లడ్డూ), మేడ శ్రీనివాస్, గూడూరు మురళి కృష్ణ, మద్ది నారాయణరెడ్డి, మలికార్గుణ ,చంద్రకళ ,నాగరాణి, సంతోష్, రహీమ్ భాయ్, శేఖర్, కంకయా, మిట్టు, వాజిద్, బసీర్ కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికులు, ఆసాములకు కూలి పెంచాలని ధర్నా

**సిరిసిల్ల :** సిరిసిల్లలో కాటన్ వస్త్రా లకు యజమానులు కూలీ పెంచాలంటూ సోమవారం చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనం ఎదుట కార్మికులు, ఆసాములతో ధర్నా చేస్తా మని సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్ తెలిపారు. సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌లోని అమృత్ లాల్ శుక్లా కార్మిక భవనంలో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో రమేష్ మాట్లాడుతూ కాటన్ వస్త్రానికి కూలీ అగ్రిమెంట్ ముగిసిపోయి చాలా కాలం అవుతోందన్నారు. కూలీ పెంచాలని యజమానులకు నోటీసులు అందించిన కూలీ పెంచడానికి ముందుకు రావడం లేదన్నారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో కార్మికులకు ఇస్తున్న కూలీ సరి పోక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాటన్ వస్త్రాలను తయారు చేసే కార్మికులకు రోజుకు రూ. 300 వేతనం కూడా రావడం లేదన్నారు.

# కంసాన్‌పల్లి పశు వీర్య ఉత్పత్తి కేంద్రానికి రూ.21 కోట్లతో నూతన జీవం








**రాష్ట్రంలో రెండో అతిపెద్ద ఫ్రోజన్ సీమెన్ స్ట్రా కేంద్రంగా అభివృద్ధి రైతులకు మేలు జాతి పశువులు -- పాల ఉత్పత్తి పెంపే ప్రభుత్వ లక్ష్యం మంత్రి వాకటి శ్రీహరి పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే శంకర్**

షాద్‌నగర్, 5 జూలై (నగర నిజం):

రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం కంసాన్‌పల్లి గ్రామంలో నిర్మాణం పూర్తయి చాలా కాలంగా వినియోగంలోకి రాని పశు ఘనీకృత వీర్య నాలికల (ఫ్రోజన్ సీమెన్ స్ట్రా) ఉత్పత్తి కేంద్రాన్ని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు చేపట్టింది. రూ.21 కోట్ల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలు కల్పించి, అవసరమైన సిబ్బంది నియామకం పూర్తి చేసి త్వరలోనే కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాలాభివృద్ధి, క్రీడలు మరియు యువజన సేవల శాఖ మంత్రి వాకిట శ్రీహరి తెలిపారు.ఆదివారం స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్‌తో కలిసి మంత్రి కేంద్రాన్ని సందర్శించి అక్కడి మౌలిక వసతులు, యంత్రాంగం, భవిష్యత్ కార్యాచరణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ అధికారులు కేంద్రం పనితీరు, సామర్థ్యం, రాష్ట్ర పశుసంపద అభివృద్ధిలో దాని ప్రాధాన్యాన్ని మంత్రికి వివరించారు.మంత్రి మాట్లాడుతూ, కరీంనగర్ తర్వాత రాష్ట్రంలో ఇలాంటి అత్యాధునిక పశు ఘనీకృత వీర్య నాలికల ఉత్పత్తి కేంద్రం కంసాన్‌పల్లిలోనే ఉందని తెలిపారు. ఈ కేంద్రం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే మేలు జాతి పశువుల ఉత్పత్తి గణనీయంగా పెరిగి, రైతులకు అధిక పాల దిగుబడినిచ్చే పశువులు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఇప్పటికే భవన నిర్మాణం పూర్తయినా, కొన్ని సాంకేతిక మరియు పరిపాలనా కారణాలతో ప్రారంభం ఆలస్యమైందని, ఇప్పుడు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి రూ.21 కోట్లతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోందని పేర్కొన్నారు.పాల ఉత్పత్తిలో తెలంగాణను దేశంలో అగ్రస్థానానికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం పాల ఉత్పత్తిలో తెలంగాణ ఇంకా ఆశించిన స్థాయిలో లేకపోయినా, ఇలాంటి ఆధునిక కేంద్రాల ద్వారా మేలు జాతి పశువుల సంఖ్య పెరిగి పాల ఉత్పత్తిలో విప్లవాత్మక మార్పులు వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. అవసరమైన సిబ్బంది నియామకం, సాంకేతిక పరికరాల ఏర్పాటు, ఇతర మౌలిక వసతుల పనులు పూర్తికాగానే కేంద్రాన్ని రైతులకు అంకితం చేస్తామని వెల్లడించారు.

**ఏడాదికి 10 లక్షల ఘనీకృత వీర్య నాలికల తయారీ సామర్థ్యం**

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, కంసాన్‌పల్లి కేంద్రాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కేంద్రం ద్వారా సంవత్సరానికి సుమారు 10 లక్షల మేలు జాతి పశువుల ఉత్పత్తికి అవసరమైన ఘనీకృత వీర్య నాలికలను తయారు చేసే సామర్థ్యం ఏర్పడుతుందని తెలిపారు. దీంతో రైతులకు నాణ్యమైన పశువులు అందుబాటులోకి రావడంతో పాటు పాల ఉత్పత్తి పెరిగి వారి ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతుందని చెప్పారు.కంసాన్‌పల్లి కేంద్రం ప్రారంభం కావడం ద్వారా రంగారెడ్డి జిల్లాతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, హైదరాబాద్ పరిసర ప్రాంతాల పశుపోషక రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కేంద్రాన్ని త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని చర్యలు వేగవంతం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు, పశుగణాభివృద్ధి సంస్థ ప్రతినిధులు, వెటర్నరీ విశ్వవిద్యాలయ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పశువైద్యులు, గోపాలమిత్రలు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి.

**గంగారం లో గ్రామదేవతల ప్రతిష్ట మహోత్సవం కొరకు ఐదు లక్షల రూపాయల విరాళం ఇచ్చిన తూర్పు నిర్మల జగ్గారెడ్డి.**

తెలుగు జ్యోతి న్యూస్ 6
జులై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.




సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలంలోని గంగారం గ్రామంలో హనుమాన్, మరియు గ్రామదేవతల, ప్రతిష్టాపన మహోత్సవముల లో పాల్గొన్న టిజిఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి. జులై 3 నుంచి 5వ తేదీ వరకు గంగారం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు,భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ఆధ్యాత్మిక వైదిక కార్యక్రమాలు గణపతి పూజ హోమాలు, ప్రతిష్టాపన మహోత్సవ మహా పూర్ణాహుతి అభిషేకం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజీఐ ఐ సీ చైర్ పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామివారిని మరియు గ్రామ దేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు వారిని ఆహ్వానించి ప్రత్యేకంగా సత్కరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. తూర్పు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినారు.

ఈ కార్యక్రమంలో టి జి ఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి తో పాటు వై ప్రభు ఆత్మ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, కొండాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సోమేశ్వరి, మండల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతిధులు, నాయకులు, మారేపల్లి మాజీ సర్పంచ్ బి వెంకటేశం గౌడ్, గ్రామస్తులు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో ముంబయి అతలాకుతలం

ముంబయిని భారీ వర్షాలు, ఈదురుగాలులు అతలాకుతలం చేస్తున్నాయి. దీనితో ఆదివారం ఇండిగోకు చెందిన నాలుగు విమానాలు రద్దు కాగా, వివిధ సంస్థలకు చెందిన 13 ల్యాండింగ్ విమానాలను సమీపంలోని విమానాశ్రయాలకు దారి మళ్లించామని, అవి సురక్షితంగా ముంబయిలోనే ల్యాండ్? అయ్యాయని అధికారిక వర్గాలు తెలిపాయి. భారీ వర్షాలు, ఈదురు గాలుల వల్ల ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరాల్సిన 90 శాతం విమానాలు గంటకు పైగా ఆలస్యంగా నడుస్తున్నాయి. రావాల్సిన విమానాల్లో 45 శాతం ఆలస్యంగా నడుస్తున్నాయి. దీనితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదానీ గ్రూప్?, ఎయిర్?పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) సంయుక్తంగా ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సదరు ఎయిర్‌పోర్టు అధికారులు ఇవాళ ఒక ప్రకటన విడుదల చేశారు. "ఉదయం సుమారు 10.17 గంటల సమయంలో గంటకు 42 నాట్స్ వేగంతో వీచిన బలమైన గాలులు, భారీ వర్షం కారణంగా విజిబిలిటీ తగ్గింది. ఈ ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల రన్?వే కార్యకలాపాలు ప్రభావం చూపాయి. నియమ, నిబంధనల ప్రకారం, ప్రయాణికులు, విమానాలు, గ్రౌండ్ సిబ్బంది భద్రతను దృష్టిలో ఉంచుకొని రన్?వే కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశాం" అని తెలిపింది. వాతావరణ పరిస్థితులు మెరుగుపడిన తర్వాత, ఒక గంట వ్యవధిలోనే రన్?వేపై సాధారణ కార్యకలాపాలు మళ్లీ ప్రారంభమైనట్లు వారు తెలిపారు. రద్దు అయిన నాలుగు ఇండిగో విమానాల్లో 6ఈ 395 (దిల్లీ-ముంబయి), 6ఈ 5273 (ముంబయి-ఇండోర్), 6ఈ 552 (ఇండోర్-ముంబయి), 6ఈ 6613 (ముంబయి-దిల్లీ) ఉన్నట్లు సమాచారం. ఎయిర్? ట్రాఫిక్ కంట్రోల్? (ఏటీసీ) వర్గాల సమాచారం ప్రకారం, ఈ విమానాశ్రయం రోజుకు 980 నుంచి 1000 విమానాల రాకపోకలను నిర్వహిస్తుంది. ఇక్కడ గంటకు సగటున 48 విమానాల రాకపోకలు జరుగుతుంటాయి.

**అంబానీ కాన్వాయ్‌కు తప్పిన ప్రమాదం**

ప్రముఖ వ్యాపారవేత్త ముకేశ్ అంబానీ కాన్వాయ్?కు ఆదివారం పెను ప్రమాదం తప్పింది. పశ్చిమ శివారులోని బంద్రా ప్రాంతంలో ఒక భారీ చెట్టు

## హర్మూజ్‌లో ప్రయాణించే నౌకలకు రుసుం.. మిత్రదేశాలకు ఇరాన్ రాయితీ!



ప్రపంచ ఇంధన వాణిజ్యంలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిలో ప్రయాణించే వాణిజ్య నౌకలపై సేవా రుసుములు వసూలు చేయనున్నట్లు ఇరాన్ ప్రకటించింది. అమెరికాతో కుదుర్చుకున్న 60 రోజుల ఉచిత ప్రయాణ ఒప్పందం ముగిసిన తర్వాత ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. అయితే, కష్టకాలంలో తమకు మద్దతుగా నిలిచిన స్నేహపూర్వక దేశాలకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తామని తెలిపింది. చైనాలోని ఇరాన్ రాయబారి అబ్దొల్‌రెజా రహ్మానీ ఫజ్లీ శనివారం బీజింగ్‌లో జరిగిన వరల్డ్ పీస్ ఫోరంలో ఈ వివరాలు వెల్లడించారు. ఈ రుసుములను టోల్ ఫీజుగా పరిగణించరాదని, నౌకల భద్రత, ట్రాఫిక్ పర్యవేక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి సేవలు అందించినందుకు మాత్రమే వసూలు చేస్తున్నామని ఆయన వివరించారు. ఈ కొత్త ఏర్పాట్ల కోసం ఒమన్‌తో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. "హర్మూజ్ మా ప్రాదేశిక జలాల్లో భాగం కాబట్టి, మేము కచ్చితంగా సేవా రుసుములను వసూలు చేస్తాం" అని ఆయన అన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో అమెరికా-ఇరాన్ మధ్య జరిగిన యుద్ధం తర్వాత ఇరు దేశాల మధ్య సయోధ్య కుదిరింది. ఇందులో భాగంగా 60 రోజుల పాటు హర్మూజ్ జలసంధిలో నౌకల ఉచిత ప్రయాణానికి జూన్ మధ్యలో ఒప్పందం కుదిరింది. అయితే, ఈ జలసంధిలో ఎలాంటి రుసుములను అంగీకరించబోమని, అంతర్జాతీయ నౌకాయానానికి స్వేచ్ఛగా అందుబాటులో ఉండాలని అమెరికా వాదిస్తోంది. యుద్ధ సమయంలో ఇరాన్ ఈ జలసంధిని మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడి ధరలు పెరిగాయి. కాల్పుల విరమణ తర్వాత రాకపోకలు పునఃప్రారంభమయ్యాయి. ఇరాన్ తాజా నిర్ణయం ప్రపంచ షిప్పింగ్ ఖర్చులు, చమురు ధరలపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని అంతర్జాతీయ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.

## ఎన్నికల బరిలోకి ప్రశాంత్ కిశోర్



ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నారు. బీహార్‌లోని బంకిపుర్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉపఎన్నికలో ఆయన పోటీ చేయనున్నట్టు జన్ సురాజ్ పార్టీ (జేఎస్ పీ) చీఫ్ మనోజ్ భారతి ఆదివారం ప్రకటించారు. దశాబ్దాలుగా బీజేపీకి కంచుకోటగా ఉన్న ఈ స్థానం నుంచి కిశోర్ బరిలో దిగుతుండటంతో ఆయన రాజకీయ అరంగేట్రంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గతంలో ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్లడంతో ఈ ఉపఎన్నిక అనివార్యమైంది. బంకిపుర్ స్థానంలో బీజేపీ దశాబ్దాలుగా వరుస విజయాలు సాధిస్తోంది. ఈ సందర్భంగా ప్రశాంత్ కిశోర్ మాట్లాడుతూ, పార్టీ పూర్తి విశ్వాసంతో, శక్తియుక్తులతో ఈ ఉపఎన్నికలో పోరాడుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయాలకు ఈ విజయమే పునాది వేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "గత నాలుగేళ్లుగా జన్ సురాజ్ నా జీవితంగా మారింది. బీహార్‌లో మార్పు లక్ష్యం నెరవేరే వరకు ఇదే నా ధ్యేయం. బంకిపుర్ ఉపఎన్నికలో పోటీ చేసే బాధ్యతను ఆ లక్ష్యం దిశగా ఒక అడుగుగా భావిస్తున్నాను" అని కిశోర్ తెలిపారు. తనపై నమ్మకముంచిన పార్టీ నేతలు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బంకిపుర్ ఉపఎన్నికకు జులై 30న పోలింగ్ జరగనుండగా, ఆగస్టు 3న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో కిశోర్‌కు మద్దతిస్తామని కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. అయితే, బీజేపీ కంచుకోటను బద్దలుకొట్టే ప్రయత్నంలో రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) కూడా పీకేకు మద్దతు ఇస్తుందా లేదా అన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

## గ్యాస్ సరఫరాపై అత్యవసర ఆంక్షలు ఎత్తివేత




సహజవాయువు సరఫరాపై విధించిన అత్యవసర ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. పశ్చిమాసియా నుంచి హర్మూజ్ జలసంధి ద్వారా ద్రవీకృత సహజవాయువు (ఎల్ఎన్‌జీ) రవాణా తిరిగి సాధారణ స్థితికి చేరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ శనివారం ప్రకటించింది. ఈ మేరకు 'నేచురల్ గ్యాస్ (సరఫరా నియంత్రణ) ఆర్డర్, 2026'ను సవరించినట్లు తెలిపింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా హర్మూజ్ జలసంధి మార్గంలో ఎల్ఎన్‌జీ నౌకల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో సరఫరా సంస్థలు 'ఫోర్స్ మేజర్' ప్రకటించాయి. ఈ నేపథ్యంలో, ఈ ఏడాది మార్చి 9న కేంద్రం అత్యవసర నిబంధనలను అమల్లోకి తెచ్చింది. దేశీయ గ్యాస్, దిగుమతి చేసుకున్న ఎల్ఎన్‌జీని గృహ అవసరాల (పీఎన్‌జీ), రవాణా రంగం (సీఎన్‌జీ), ఎల్పీజీ ఉత్పత్తి, ఎరువుల కర్మాగారాల వంటి కీలక రంగాలకు మాత్రమే కేటాయించింది. పెట్రోకెమికల్స్, విద్యుత్ ప్లాంట్ల వంటి ప్రాధాన్యత లేని రంగాలకు సరఫరాలో కోతలు విధించింది. ప్రస్తుతం పశ్చిమాసియాలో కాల్పుల విరమణ అమలు, శాంతి చర్చలు జరుగుతుండటంతో పరిస్థితులు చక్కబడ్డాయని, సముద్ర మార్గంలో రవాణా సాధారణ స్థితికి చేరుకుందని మంత్రిత్వ శాఖ వివరించింది. అందుకే, అత్యవసర చర్యలు ఇక అవసరం లేదని పేర్కొంది. సంక్షోభ సమయంలో విధించిన మూడు అత్యవసర నిబంధనల్లో ఇది చివరిది. ఇప్పటికే రిఫైనరీలు ఎల్పీజీ ఉత్పత్తిని పెంచాలన్న ఆదేశాలను, బల్క్ డీజిల్ అమ్మకాలపై ఆంక్షలను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. తాజా నిర్ణయంతో పరిశ్రమలు, సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు, ఇతర వినియోగదారులపై ఒత్తిడి తగ్గనుంది. ఇకపై గ్యాస్ కేటాయింపులు సాధారణ వాణిజ్య ఒప్పందాల ప్రకారం కొనసాగుతాయి.

# చకచకా నిర్మాణ పనులు

ప్రస్తుతం సుదూర ప్రాంతాల నుంచి హైదరాబాద్? మహా నగర శివార్లను చేరుకోవడం ఒక ఎత్తయితే, అక్కడి నుంచి ప్రధాన ప్రాంతాలకు వెళ్లేందుకు ట్రాఫిక్ కారణంగా మరింత క్లిష్టంగా ఉంటోంది. ఇక ఉదయం, సాయంత్రం పీక్? అవర్స్??లో ఐదారు కిలోమీటర్లకు గంట నుంచి గంటన్నర వరకు ట్రాఫిక్?లో నిరీక్షించాల్సిందే. కొద్ది రోజుల్లో ఈ కష్టాలు తగ్గడంతో పాటు తెలంగాణలోని ఉత్తర జిల్లా ప్రాంతాలకు ప్రయాణం కూడా వేగవంతం కానుంది. దీనికోసం సర్కారు చేపట్టిన రెండు భారీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు మొదలై, చకచకా సాగుతున్నాయి.



**క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్న అధికారులు**

ప్రస్తుతం ఉత్తర జిల్లాల నుంచి హైదరాబాద్ శివార్ల వరకు సాఫీగా ప్రయాణిస్తున్నా, అక్కడి నుంచి శామీర్?పేట, హకీంపేట మీదుగా సికింద్రాబాద్? వెళ్లే ప్రయాణికులు పీక్? అవర్?లో ట్రాఫిక్ వల్ల నరకం చూస్తున్నారు. ఈ రెండు కారిడార్ల నిర్మాణం పూర్తయితే ట్రాఫిక్? సమస్యలు తీరనున్నాయి. వీటికి సంబంధించిన పనులు ఇటీవల ప్రారంభం కాగా, హెచ్?ఎండీఏ కమిషనర్? సర్ఫరాజ్? ఆదేశాల మేరకు అధికారుల బృందం మీడియాతో కలిసి పనులను పరిశీలించింది.

**సుమారు 45 నిమిషాల సమయం ఆదా**

హెచ్ఎండీఏ అధికారులు ఆయా ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్షించారు. నిర్దేశించిన గడువులోపు పనులు పూర్తి చేయాలంటూ ఆదేశించారు. ఈ రెండు కారిడార్లను పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకొస్తే దాదాపు 45 నిమిషాల నుంచి గంట పట్టే ప్రయాణ సమయం, 10 నుంచి 15 నిమిషాలకు తగ్గనుంది. శామీర్?పేట చుట్టపక్కల ప్రాంతాలు కూడా వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. దీంతో ఈ ప్రాజెక్టులు శామీర్‌పేట్, సికింద్రాబాద్, కంటోన్మెంట్ ప్రాంతాలకు గేమ్ ఛేంజర్లుగా నిలుస్తాయని అధికారులు చెబుతున్నారు. 600 మీటర్ల సొరంగ మార్గం : ఓ కారిడార్? నిర్మాణాన్ని రద్దీగా ఉండే ప్యారడైజ్? జంక్షన్?ను మొదలుకొని బాలంరాయ్ జంక్షన్?, రాజీవ్?గాంధీ విగ్రహ కూడలి, బేగంపేట రన్?వే ఏరియా, బోయిన?పల్లి చెక్?పోస్టు, డెయిరీఫాం దాకా మొత్తం 5.3 కి.మీ చేపట్టారు. ఇందులో 4.6 కి.మీ వరకు ఎలివేటెడ్ కారిడార్, బేగంపేట ఎయిర్?పోర్టు రన్?వే, విమానాల రాకపోకలకు అంతరాయం కలగకుండా 600 మీటర్ల మేర అండర్? టన్నెల్ మార్గం కూడా ఉంది. సొరంగ మార్గానికి సంబంధించి ప్రస్తుతం శరవేగంగా పిల్లర్ల నిర్మాణం సాగుతోంది. ఇప్పటికే 20 పిల్లర్లు, 6 వయోడక్ట్?ల పనులు జరుగుతున్నాయి. బేగంపేట ఎయిర్?పోర్టు దగ్గర భూగర్భ సొరంగ మార్గం పనులు చేపట్టేందుకు బాలంరాయ్? దగ్గర ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పనులన్నీ రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం ఈ కారిడార్ కోసం భూసేకరణ సహా మొత్తం రూ.1,487 కోట్లు ఖర్చు చేస్తోంది.

**1.3 కి.మీల ఓపెన్ అండర్ పాస్ నిర్మాణం**

ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట వరకు 18.14 కి.మీ.ల మేర మరో ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించిన పనులు త్వరలో ఊపందుకోనున్నాయి. దీనిని తిరుమలగిరి, అల్వాల్, హకీంపేట మీదుగా శామీర్‌పేట వద్ద ఉన్న ఔటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానిస్తారు. ఇందులో 1.3 కి.మీ.ల ఓపెన్ అండర్‌పాస్ రానుంది. ఇది టివోలీ జంక్షన్, జనరల్ చౌదరి రోడ్డు, సికింద్రాబాద్ క్లబ్ జంక్షన్, విక్రంపురి వరకు కొనసాగుతుంది.

**హకీంపేట దగ్గరా ఓ అండర్ టన్నెల్**

అండర్‌పాస్‌కు రెండు వైపులా రెండు లేన్ల సర్వీసు రోడ్లు రానున్నాయి. ఈ అండర్?పాస్? రోడ్డు ముగిసిన దగ్గర నుంచి మళ్లీ ఫ్లైఓవర్? ప్రారంభం కానుంది. హకీంపేట విమానాశ్రయం వద్ద కూడా 400 మీటర్ల సొరంగ మార్గం, తూంకుంట దగ్గర వెహిక్యులర్ అండర్?పాస్ (వీయూపీ)ని నిర్మించనున్నారు. ఈ కారిడార్?ను కూడా రెండు సంవత్సరాల్లో పూర్తి చేయనున్నట్లు అధికారులు అంటున్నారు. రూ.4,263 కోట్లు వెచ్చించి ఈ కారిడార్?ను నిర్మించనున్నారు.

# కేసీఆర్‌పై కక్షతోనే రైతులకు గోస

**కాళేశ్వరం పంప్‌హౌస్‌లు ప్రారంభించకపోతే కన్నెపల్లి ముట్టడి**

**60 వేల మంది రైతులతో గేట్లు తెరుస్తాం..**

**ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అల్టిమేటం**

**కన్నెపల్లి పంప్‌హౌస్ సందర్శన..ప్రభుత్వ తీరుపై ఆగ్రహం**



**వరంగల్:** కేసీఆర్‌పై రాజకీయ కక్షతో తెలంగాణ రైతులను ఈ ప్రభుత్వం గోస పెడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు మండిపడ్డారు. తెలంగాణకు వరప్రదాయిని లాంటి కాళేశ్వరం ప్రాజెక్టుకు సీఎం రేవంత్‌రెడ్డి శనిలా దాపురించారని ధ్వజమెత్తారు. ఓ వైపు ఎల్‌నినోతో 26 జిల్లాల్లో కరువు పరిస్థితులు నెలకొంటే.. మరోవైపు 98 వేల క్యూసెక్కుల గోదావరి జలాలు వృథాగా సముద్రంలో కలుస్తుంటే ముఖ్యమంత్రి సిగ్గులేకుండా.. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పట్టికైనా పంప్‌హౌస్‌లు ప్రారంభించకపోతే 60 వేల మంది రైతులతో కన్నెపల్లి పంప్‌హౌస్ ముట్టడించి గేట్లు తెరుస్తామని హెచ్చరించారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ప్రాజెక్టు కన్నెపల్లి పంప్‌హౌస్‌ను మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

**కాళేశ్వరం రైతుల ఆత్మహత్యలు ఆపింది..**

'రైతుల ప్రయోజనాలను పక్కనబెట్టి కేసీఆర్‌ను బద్నాం చేయాలనే ఉద్దేశంతోనే కన్నెపల్లి పంప్‌హౌస్‌లను నిలిపివేశారు. మేడిగడ్డ బరాజ్ అవసరం లేకుండానే కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల రాష్ట్రానికి మేలు జరిగింది. రైతు ఆత్మహత్యలను ఆపింది. భూముల విలువ, తెలంగాణ రైతు విలువ పెంచింది. కానీ ముఖ్యమంత్రి దు?రష్ప్రచారం చేస్తున్నారు. ప్రాజెక్టు రూ.94 వేల కోట్లు అయితే, రూ.లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందంటూ స్వయానా ముఖ్యమంత్రి మామే అన్నారు. రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డైలాగులు చెప్పారు. 2014 కంటే ముందు మీరే ఉన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది. 2014 కంటే ముందు రికార్డు స్థాయిలో పంటలు ఎందుకు పండలేదు? ఉత్తమ్‌కుమార్.. మీ శ్రీమతి ప్రాతినిథ్యం వహిస్తున్న కోదాడ నియోజకవర్గంలో కాకతీయ కెనాల్‌లో ఎప్పుడైనా నీళ్లు ఉన్నాయా?..' అని కేటీఆర్ ప్రశ్నించారు.

**నీళ్లిస్తే యూరియా ఇవ్వాల్సి వస్తుందనే..**

'కాళేశ్వరం ద్వారా ఇప్పుడు నీళ్లిస్తే యూరియా ఇవ్వాలన్న భయంతోనే రేవంత్ ఇలా చేస్తున్నారు. అంతేకాదు నీళ్లిస్తే పంటలు పండుతాయి. పంట పండితే బోనస్ అడుగుతారు. ఆ పంట మళ్ళీ కొనాలి. కాబట్టే నీళ్లు ఇవ్వడం లేదు. బీఆర్ఎస్‌ను బద్నాం చేయాలనే లక్ష్యంతోనే ముందుకు వెళు తున్నారు. కాళేశ్వరం రాష్ట్రానికి కేసీఆర్ ఇచ్చిన ఒక అద్భుత వరం. రాష్ట్రానికి పట్టిన శని రేవంత్‌రెడ్డి అని జగిత్యాల సభలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి చెప్పారు. ఒక వారం పాటు కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్టు అప్పుజెప్పండి. మొత్తం తెలంగాణ నిండా నీటిని పారించే బాధ్యత మాది. కన్నెపల్లి నుంచి రోజుకు దాదాపు రెండు టీఎంసీలు ఎత్తిపోయొచ్చు. ట్యాంక్‌బండ్ కెపాసిటీ ఒక టీఎంసీ, హుస్సేన్‌సాగర్ కెపాసిటీ ఒక టీఎంసీ. రెండు హుస్సేన్‌సాగర్‌లను లిఫ్ట్ చేసే కెపాసిటీ కాళేశ్వరం మోటార్లకు ఉంది..' అని కేటీఆర్ చెప్పారు.

**పోలీసుల తీరుపై ఆగ్రహం**

'హైదరాబాద్ నుంచి కన్నెపల్లికి నాలుగు గంటల్లో చేరాల్సిన మా బృందం, పోలీసులు విధించిన ఆంక్షల కారణంగా ఏడు గంటలు ప్రయాణించాల్సి వచ్చింది. పెంబర్తి, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పరకాల, భూపాలపల్లి, కాటారం, మహదేవపూర్ తదితర ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి అడుగడుగునా అడ్డుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలను హౌస్ అరెస్టు చేశారు..' అని కేటీఆర్ మండిపడ్డారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీలు మలోత్ కవిత, వినోద్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేశ్, దాస్యం వినయ్‌భాస్కర్, గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి, విద్యాసాగర్‌రావు, జీవన్‌రెడ్డి, రాజయ్య, రసమయి బాలకిషన్, దాసరి మనోహర్‌రెడ్డి, సుంకె రవిశంకర్, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, ఏనుగుల రాకేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పలు ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అందని వేతనాలు

**హైదరాబాద్:** జూలై నెల 5వ తేదీ వచ్చినా పలు ప్రభుత్వ విభాగాల్లోని మెజారిటీ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇంకా వేతనాలు అందలేదు. ఈ నెల ఒకటో తేదీన కొన్ని ప్రభుత్వ శాఖల్లోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించినప్పటికీ.. చాలా విభాగాల్లో మాత్రం వేతనాలు అందలేదు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతన చెల్లింపులకు సంబంధించిన బిల్లులు రూపొందించకపోవడం, వాటిని సకాలంలో సంబంధిత ట్రెజరీ కార్యాలయాలు, పే అండ్ అకౌంట్స్ విభాగాలకు సమర్పించకపోవడంతో వేతన చెల్లింపులు నిలిచిపోయాయి.

**పలు శాఖల ఉద్యోగులకు నిరాశ**

రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, తాత్కాలిక ప్రాతిపదికన దాదాపు 5 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. కొన్ని ప్రభుత్వ విభాగాల్లో కొన్నేళ్లుగా ప్రతి నెలా 5వ తేదీ నుంచి 20వ తేదీ మధ్య వేతన చెల్లింపులు జరుగుతున్నాయి. కొన్ని విభాగాల్లో నెలల తరబడి వేతన చెల్లింపుల్లో జాప్యం జరుగుతోంది. దీనివల్ల ఉద్యోగులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో.. ఈ అంశాన్ని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ సంఘాలు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాయి. దీంతో ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్న ముఖ్యమంత్రి.. ఇకపై అందరికీ ప్రతినెలా ఒకటో తేదీనే వేతనాలు చెల్లించాలని ఆదేశించారు. కానీ ఫలితం లేకుండా పోయింది. పలు ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నిరాశ తప్పలేదు. దాదాపు సగం మంది ఉద్యోగులకు 4వ తేదీ సాయంత్రం వరకు వేతనాలు అందలేదని అంచనా. పంచాయతీరాజ్ శాఖ, తెలంగాణ మోడల్ స్కూల్స్, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, కాకతీయ మెడికల్ కాలేజీ, వరంగల్ ఈఎస్ఐ డిస్పెన్సరీ, అటవీ శాఖ, లైబ్రరీ శాఖ, మైనింగ్ శాఖ, ఎస్ఆర్ఆర్ఎస్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల, సాంకేతిక విద్యాశాఖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, బీసీ గురుకులాలు, సాంఘిక సంక్షేమ గురుకులాలు, పలు మున్సిపాలిటీలు, వ్యవసాయ మార్కెట్ కమిటీలు, విజయా డెయిరీ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, ఆస్పత్రులు, పోలీస్ శాఖ, భూగర్భ జలవనరుల శాఖ, జలమండలి బిల్ కలెక్టర్లు, అన్ని జిల్లా కలెక్టరేట్లలో పనిచేస్తున్న హౌస్‌కీపింగ్ సిబ్బంది, చెక్ పేమెంట్ విధానంలో పనిచేస్తున్నవారు, 104 డ్రైవర్లు, ఆపరేటర్లు, పశుసంవర్ధక శాఖ, ఈఎస్ఐ నాచారం, మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు శనివారం సాయంత్రం వరకు వేతనాలు అందలేదు.



## వర్షాకాల వ్యాధుల నివారణకు సీఎంసీ సరికొత్త పద్ధతి



-మొదటిపేజీ తరువాయి

చేపడుతుంది. సీఎంసీ కమిషనర్ పర్యవేక్షణలో ఈ యూనిట్ కార్యకలాపాలు సాగనున్నాయి. నోడల్ ఆఫీసర్‌గా అడిషనల్ కమిషనర్ వ్యవహరిస్తారు. రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి అధికారులు ఉంటారు.

**నాలుగు అంచెల్లో ప్రణాళికలు అమలు**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడినుంచైనా వ్యాధుల వ్యాప్తి గురించి సమాచారం అందినా వెంటనే స్పందించడానికి ఈ యూనిట్‌ను నాలుగు అంచెల్లో అమల్లో చేసేలా అధికారులు కార్యాచరణ రూపొందించారు. ఆసుపత్రులు, ప్రజల నుంచి వ్యాధుల వ్యాప్తికి సంబంధించిన ఫిర్యాదులు, సమాచారం సేకరించడానికి నిరంతర కంట్రోల్ రూమ్‌తో పాటు హెల్ప్‌లైన్ పని చేస్తుంది. పరిణామాలను మున్సిపల్, వైద్య బృందాలు వెంటనే కంట్రోల్? రూమ్?కు తెలియజేస్తాయి. అందిన సమాచారాన్ని ఉన్నతాధికారుల బృందం ఎప్పటికప్పుడు సమీక్షిస్తుంది. వ్యాధి వ్యాప్తి ద్వారా ముప్పు వాటిల్లే అవకాశముందని తేలితే ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ (ఆర్ఆర్‌టీ)లు వెంటనే రంగంలోకి దిగి నివారణ చర్యలు చేపడతాయి. ఎంఎస్‌యూ ఐదు ప్రధాన సూత్రాల కార్యాచరణ ద్వారా తన బాధ్యతలను నిర్వర్తించాలని భావించింది. ఆధునిక సాంకేతికత సాయంతో అంటు వ్యాధుల వ్యాప్తిని నిరంతరం ట్రాక్ చేసి, మహమ్మారిగా వ్యాప్తి చెందక ముందే గుర్తించడం. క్షేత్రస్థాయి ద్వారా అందిన ఆరోగ్య సమాచారాన్ని క్రోడీకరించి, తగిన ముందస్తు ప్రణాళికలు ఏర్పాటు చేయడం. అత్యంత ప్రమాదం పొంచి ఉన్నట్లు భావించే ప్రాంతాల్లో నిరంతరం తనిఖీలు చేయడం. నివారణ చర్యలను వేగవంతం చేయడానికి వైద్య, మున్సిపల్ విభాగాల క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి పనిచేయడం. ప్రజలను వ్యాధి నుంచి అప్రమత్తంగా ఉంచడానికి నిరంతరం తగు హెచ్చరికలు జారీ చేయడం. సీజనల్ వ్యాధులపై సీఎంసీ ప్రత్యేక నిఘా : వర్షాకాలంలో ప్రజలను ఎక్కువగా వేధించే డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, లెప్టోస్పిరోసిస్ ఇతర నీటి ద్వారా వ్యాపించే వ్యాధులపై ఎంఎస్‌యూ ప్రధానంగా ప్రత్యేక నిఘా ఉంచనుంది. దోమల నివారణ, సీజనల్ వ్యాధుల సమాచారం ఇవ్వడానికి ప్రజలు 0402111 1111 అనే హెల్ప్‌లైన్ నంబరును సంప్రదించవచ్చు. ఈ కొత్త యూనిట్ ఏర్పాటుతో వర్షాకాలంలో వ్యాధుల వ్యాప్తి నియంత్రణలో సీఎంసీ సమర్థవంతంగా వ్యవహరించే అవకాశముంది. ప్రజలు కూడా సహకరిస్తే ఈ ప్రయత్నం మరింత సఫలం అవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**వైరల్ ఇన్‌ఫెక్షన్లు రాకుండా ఉండాలంటే**

వాతావరణంలో మార్పుల వల్ల దగ్గు, జలుబు వంటి సీజనల్ సమస్యలు రావడం సహజం. అయితే, శ్వాసకోస వ్యాధులతో బాధపడేవారు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్లు చెబుతున్నారు. శుద్ధి చేసిన నీరు లేదా కాచి చల్లార్చిన నీటిని తాగాలి. రోగనిరోధక శక్తిని పెంచే 'సి' విటమిన్ అధికంగా ఉండే పండ్లు, డ్రై ఫ్రూట్స్ తీసుకోవాలని చెబుతున్నారు. ముఖ్యంగా దోమ కాటుకు గురికాకుండా జాగ్రత్త పడాలని సూచిస్తున్నారు. వాంతులు, జ్వరం, విరేచనాలు అవుతున్నాయంటే వెంటనే వైద్యుణ్ని సంప్రదించాలి.

## రెండో దశ అనుమతులు జాప్యం అవుతున్నాయి

-మొదటిపేజీ తరువాయి

పెండింగ్ అంశాల పరిష్కారానికి జోక్యం చేసుకోవాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి ఇది వరకే పలుమార్లు లేఖలు రాశారు. తెలంగాణలో మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కొద్దిరోజుల క్రితమే దిల్లీలోని రైల్ భవన్‌లో కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్రంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మెట్రో రైలు విస్తరణను చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దీనికి కేంద్రం సహాయం అవసరమని సీఎం వివరించినట్టు సమాచారం. మెట్రో విస్తరణకు నోచుకోకపోవడంతో హైదరాబాద్‌లో నగరంలో ఎదురవుతున్న ఇబ్బందులను కేంద్రమంత్రి దృష్టికి రేవంత్ తీసుకెళ్లారు. విస్తరణకు సంబంధించిన అన్ని ప్రక్రియలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పిన సీఎం, దీనికి ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) నుంచి రావాల్సిన రుణాన్ని త్వరగా విడుదలయ్యేలా చొరవ చూపాలని కోరారు. భేటీ సందర్భంగా ఈ ప్రాజెక్టు చుట్టూ ఏర్పడిన రాజకీయ అంశాలు సైతం చర్చకు వచ్చినట్లు తెలిసింది. దాదాపు రెండున్నర గంటల పాటు సాగిన ఈ సమావేశంలో మెట్రో రెండో దశ అనుమతులపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించిన పలు అంశాలపై కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. అయితే మెట్రో అంశం రైల్వే శాఖ పరిధిలోనిది కానందున కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రితో తాను మాట్లాడతానని హామీ ఇవ్వడంతో పాటు వెంటనే ఆ శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు సమాచారం.

## రైతుల్లో ఎల్‌నినో టెన్షన్

-మొదటిపేజీ తరువాయి

పోయకపోయినా, దుక్కులు దున్ని పొలాల కోసం సిద్ధం చేసుకునే రైతులు ఈసారి ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ముందుగానే నార్లు పోసి వర్షాలు లేకపోతే మొత్తం పెట్టుబడి నష్టపోయే ప్రమాదం ఉండటంతో చాలామంది రైతులు రిస్క్ తీసుకోవడం లేదు. కాలం ఎత్తిపోతే ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి పెట్టే యోచనతో ఉన్నారు.

వరి 1.94 లక్షల ఎకరాల్లోనే..

రాష్ట్రంలో ఈ ఖరీఫ్‌లో 132 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. అందులో వరి 62.47 లక్షల ఎకరాల్లో సాగు కావలసి ఉండగా, ఇప్పటివరకు 1.93 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు కాగా.. గత ఏడాది ఇదే సమయానికి 5 లక్షల ఎకరాల్లో సాగైంది. వరి ఇప్పటివరకు ఉమ్మడి నిజామాబాద్, నల్లగొండ జిల్లాల్లోనే ఎక్కువగా సాగైనట్లు తెలుస్తోంది. ఈ ఖరీఫ్‌లో పత్తి 49 లక్షల ఎకరాల్లో సాగవుతుందని అంచనా వేయగా, ఇప్పటివరకు 30 లక్షల ఎకరాల్లో సాగైంది. గత ఏడాది ఇదే సమయానికి 36,30,988 ఎకరాల్లో సాగైంది. వర్షాధారమైన పత్తికి ఎల్‌నినో దెబ్బ తగిలితే పెట్టిన పెట్టుబడి కూడా రాదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి, పత్తి పోగా మిగిలిన అక్కడక్కడా మొక్కజొన్న, సోయాబీన్, కంది తదితర పంటల సాగు కొనసాగుతోంది.

గోదావరి, ప్రాణహితపై ఆశలు

ఎగువన మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలు, వరదల కారణంగా ఇప్పటికే ప్రాణహిత నదిలోకి వరద వచ్చి చేరుతోంది. గోదావరికి కూడా ఇన్‌ఫ్లో పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శ్రీరాంసాగర్, ఎల్లంపల్లి ప్రాజెక్టుల కింద ఉన్న రైతుల్లో కొంత మేర ఆశలు మొలకెత్తుతున్నాయి. ప్రాణహితకు వరద పెరిగితే ఆ ప్రభావం ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లోని ప్రాజెక్టులకు ఉపయోగపడే అవకాశం ఉంది. కృష్ణా పరీవాహక ప్రాంత రైతులు ఈసారి వరిపై ఆశలు వదిలేసుకునే పరిస్థితిలో ఉన్నారు. వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతాంగం దృష్టి ఇప్పుడు రాబోయే రెండు వారాలపైనే నిలిచింది. ఈ సమయంలో విస్తృతంగా వర్షాలు కురిస్తేనే వరి నాట్లు ఊపందుకునే అవకాశం ఉంది. లేకపోతే ఖరీఫ్ సాగు మరింత ఆలస్యమయ్యే పరిస్థితి కనిపిస్తోంది.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక



# ‘అయ్యగారే నెం.1’ నినాదంపై అఖిల్ స్పందన.. నాకు నంబర్ వన్ కావాలనే లక్ష్యం లేదంటూ కామెంట్


అక్కినేని అఖిల్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం ‘లెనిన్’ విడుదలకు సిద్ధమవుతోంది. జూలై 10న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా అఖిల్ వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ తన సినీ ప్రయాణం, అభిమానులతో ఉన్న అనుబంధం, కెరీర్‌పై తన ఆలోచనలను పంచుకుంటున్నారు. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో “అయ్యగారే నెం. 1” అనే నినాదంపై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో “అయ్యగారే నెం. 1c అంటూ వైరల్ అయిన అభిమాని గురించి మాట్లాడుతూ అఖిల్ ఆనందం వ్యక్తం చేశారు. ఒక అభిమాని తనపై చూపించిన ప్రేమ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎక్కడికి వెళ్లినా అందరూ ‘అయ్యగారు... అయ్యగారు’ అని పిలుస్తున్నారు. ఈ పేరు నాకు అభిమానులు ఇచ్చిన ప్రేమకు నిదర్శనం. నాన్న నాగార్జునకు ‘కింగ్’ అనే ప్రత్యేక గుర్తింపు ఉన్నట్లే, నాకు ‘అయ్యగారు’ అనే పేరు సహజంగానే వచ్చేసింది. ఇది నాకు ఎంతో ప్రత్యేకమైన గుర్తింపు” అని అఖిల్ చెప్పారు. అభిమానులు తరచూ “అయ్యగారే నెం. 1c అని అనడం గురించి స్పందిస్తూ అఖిల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిజం చెప్పాలంటే ‘నంబర్ వన్’ కావాలనే లక్ష్యం నాకు లేదు. నంబర్ వన్ అనేది ప్రతి ఒక్కరి అభిప్రాయం మీద ఆధారపడి ఉంటుంది. ఒకరికి నంబర్ వన్ అనిపించే వ్యక్తి, మరొకరికి కాకపోవచ్చు. అందుకే ఆ పోలికల గురించి నేను ఎక్కువగా ఆలోచించను” అని స్పష్టం చేశారు. తనపై అభిమానులు చూపిస్తున్న ప్రేమ తనకు మరింత బాధ్యతను పెంచుతుందని అఖిల్ అన్నారు. అభిమానులు నాపై ఇంత ప్రేమ చూపిస్తున్నప్పుడు, వారి అంచనాలను అందుకోవాలనే బాధ్యత కూడా నాపై ఉంటుంది. వారి ప్రేమ, ఉత్సాహం నాకు మరింత కష్టపడేలా ప్రేరణ ఇస్తాయి. వారిని ఎప్పుడూ నిరాశపరచకూడదనేదే నా ప్రయత్నం అని చెప్పారు. తెలుగు సినీ అభిమానుల్లో కొన్ని ప్రత్యేక నినాదాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని చెబుతూ, “జై బాలయ్య” తరహాలో “అయ్యగారే నెం. 1” కూడా తనతో ఎప్పటికీ ముడిపడి ఉండిపోతుందని అఖిల్ ఆనందం వ్యక్తం చేశారు. ఇంటర్వ్యూలో తన గత చిత్రాలైన ‘హలో’, ‘మిస్టర్ మజ్ను’, ‘మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్’ గురించి కూడా అఖిల్ మాట్లాడారు. ఆ సినిమాల్లో తాను పోషించిన పాత్రలు మహిళలను గౌరవించే యువకులుగా ఉండటం తనకు ఎంతో నచ్చిందన్నారు. ముఖ్యంగా ‘మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్’ చిత్రంలోని హర్ష పాత్ర గురించి మాట్లాడుతూ, ఆ పాత్రలో ఉన్న విలువలు ప్రతి అమ్మాయి కోరుకునే లక్షణాలు. అలాంటి పాత్ర చేయడం నాకు ఎంతో సంతృప్తినిచ్చింది అని తెలిపారు.



# ఓఆర్ఆర్ వద్ద పది ఎకరాలు కొనొచ్చు

సత్యదేవ్ హీరోగా వచ్చిన లేటెస్ట్ మూవీ రావు బహదూర్. ఈ నెల 3న థియేటర్లలో రిలీజైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సక్సెస్ టాక్‌తో దూసుకెళ్తోంది. ఈ చిత్రంలో సత్యదేవ్‌కు జంటగా దీపా థామస్ హీరోయిన్‌గా మెప్పించింది. ఈ మూవీకి కేరాఫ్ కంచరపాలెం ఫేమ్ వెంకటేష్ మహా దర్శకత్వం వహించారు. మహేశ్ బాబు––నమ్రతా శిరోద్కర్ జీఎంబీ ఎంటర్‌టైన్ మెంట్ సమర్పణలో ఏ ప్లస్ ఎస్ మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్స్ చింతా గోపాలకృష్ణ రెడ్డి, అనురాగ్ రెడ్డి, శరత్ చంద్ర నిర్మించారు. ఈనెల 3న థియేటర్లలో రిలీజైన ఈ ?సినిమాకు తొలిరోజు నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకుంటోంది. హిట్ టాక్ రావడంతో జనాలు థియేటర్లకు క్యూ కడుతున్నారు. ఈ నేపథ్యంలోనే మూవీ టీమ్ హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ ఈవెంట్‌కు హాజరైన సత్యదేవ్ తన సినిమాల గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. గతంలో తన మూవీస్ చాలా నిరాశ పరిచాయని అన్నారు. రావు బహదూర్ లాంటి గొప్ప సినిమాను చూస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. సత్యదేవ్ మాట్లాడుతూ..’ గతంలో నా సినిమాలు వచ్చినప్పుడు .. ఇది వర్కవుట్ అవుతుందని చెప్పేవారు. అంతేకాదు ఈ మూవీ హిట్ అయితే మీరు ఓఆర్ఆర్ వద్ద ఓ పది ఎకరాలు కొనొచ్చు అనేవారు. నాకు డిసప్పాయింట్‌మెంట్ అనేది కొత్త కాదు. దాంతో నేను, మహా సహజీవనం చేస్తుంటాం. సక్సెస్ అనేది కొత్త. ఈ రోజు సక్సెస్ వచ్చింది అనే పాయింట్ కంటే.. ఈ సినిమా జనాలు చూడకపోతే ఒక గొప్ప చిత్రాన్ని కోల్పోతారనే ఫీలింగ్ వచ్చింది. ఈ మూవీ జనాలు చూస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది’ అని అన్నారు.






# ‘ఫౌజీ’ విజువల్స్ చూసి మైండ్ బ్లాక్ అయింది..

## ప్రభాస్ సినిమాపై నాగవంశీ షాకింగ్ కామెంట్స్!

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, ‘సీతారామం’ ఫేమ్ దర్శకుడు హను రాఘవపూడి కాంబినేషన్‌లో రాబోతున్న హిస్టారికల్ పీరియడ్ వార్ అండ్ లవ్ డ్రామా ‘ఫౌజీ’పై రోజురోజుకూ అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. హను రాఘవపూడి కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో మైత్రి మూవీ మేకర్స్ సంస్థ ఈ పాన్–ఇండియా విజువల్ వండర్‌ను నిర్మిస్తోంది. వచ్చే వింటర్ కానుకగా, డిసెంబర్ 2026లో ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే, తాజాగా ఈ సినిమాకు సంబంధించి ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ పంచుకున్న ఒక క్రేజీ అప్‌డేట్ ప్రభాస్ ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పిస్తోంది. ఒక ఇంటర్వ్యూలో నాగవంశీ మాట్లాడుతూ.. మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత రవిశంకర్ తనకు ‘ఫౌజీ’ సినిమాకు సంబంధించిన కొన్ని రషెస్ చూపించారని, అవి చూశాక తనకు మైండ్ బ్లాక్ అయిందని నాగవంశీ పేర్కొన్నారు. చిత్ర యూనిట్ ఈ సినిమాను మనం ఊహించని రేంజ్‌లో, ఒక సరికొత్త హాలీవుడ్ లెవెల్‌లో తెరకెక్కిస్తోందని ఆయన ప్రశంసల వర్షం కురిపించారు. నాగవంశీ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో నిమిషాల్లో వైరల్‌గా మారడంతో, ప్రభాస్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వెంటనే సినిమా ప్రమోషన్స్ షురూ చేయాలని, అఫీషియల్ టీజర్ లేదా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేయాలంటూ ఫ్యాన్స్ నెట్టింట ట్రెండ్ చేస్తున్నారు. ఈ అద్భుతమైన చిత్రంతో సోషల్ మీడియా సెన్సేషన్ ఇమాన్వి హీరోయిన్‌గా వెండితెరకు పరిచయమవుతుండటం విశేషం. అలాగే బాలీవుడ్ దిగ్గజ నటులు మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, సీనియర్ నటి జయప్రద, రాహుల్ రవీంద్రన్, చైత్ర జె. ఆచార్ వంటి భారీ తారాగణం ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టించబోతుందో చూడాలి.



# ‘రౌడీ జనార్దన’లో బాలీవుడ్ భామ.. లైగర్ బ్యూటీతో మళ్లీ రౌడీ స్టార్ రొమాన్స్?

టాలీవుడ్ సెన్సేషన్ విజయ్ దేవరకొండ, క్రేజీ డైరెక్టర్ రవి కిరణ్ కోలా కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవేటెడ్ మూవీ ‘రౌడీ జనార్దన’ గురించి రోజుకో ఆసక్తికరమైన వార్త ఫిలిం నగర్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. పక్కా గ్రామీణ నేపథ్యంలో మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ సరసన జాతీయ అవార్డు గ్రహీత, స్టార్ హీరోయిన్ కీర్తి సురేశ్ కథానాయికగా నటిస్తుండటంతో అంచనాలు అప్పుడే ఆకాశాన్ని తాకుతున్నాయి. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించి సోషల్ మీడియాలో ఒక క్రేజీ అప్‌డేట్ తెగ హల్‌చల్ చేస్తోంది. ఈ చిత్రంలో ఒక అదిరిపోయే మాస్ స్పెషల్ సాంగ్ ప్లాన్ చేస్తున్నారట. ఈ స్పెషల్ సాంగ్‌లో విజయ్ దేవరకొండతో కలిసి బాలీవుడ్ బ్యూటీ అనన్యా పాండే స్టెప్పులు వేయబోతున్నట్లు గట్టిగా వినిపిస్తోంది. గతంలో వీరిద్దరూ ‘లైగర్’ సినిమాలో కలిసి నటించిన సంగతి తెలిసిందే, ఒకవేళ ఈ వార్త నిజమైతే మరోసారి ఈ జోడి వెండితెరపై సందడి చేయడం ఖాయంగా కనిపిస్తోంది. మరి ఈ స్పెషల్ సాంగ్ ఆఫర్‌కు అనన్య గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా లేదా అనేది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే. ఇదిలా ఉంటే.. ఈ సినిమాలో వచ్చే ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్ ప్రేక్షకులకు పూనకాలు తెప్పించేలా ఉంటాయని ఇన్సైడ్ టాక్. ముఖ్యంగా ఈ ఫ్లాష్ బ్యాక్‌లో విజయ్ దేవరకొండ మునుపెన్నడూ లేని విధంగా ఫుల్ యాక్షన్ మోడ్‌లో ఊరమాస్ లుక్‌తో కనిపించబోతున్నాడట. ఇందులో వచ్చే యాక్షన్ సీక్వెన్సులు సినిమా మొత్తానికే మేజర్ హైలైట్‌గా నిలుస్తాయని చిత్ర యూనిట్ భావిస్తోంది. మరో ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఈ సినిమాలో సీనియర్ యాంగ్రీ యంగ్ మ్యాన్ రాజశేఖర్ ఒక కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆయన పాత్రతో పాటు లుక్ కూడా ఇప్పటివరకు మనం చూడని రీతిలో సరికొత్తగా, ఎంతో పవర్‌ఫుల్‌గా డిజైన్ చేశారట. మొత్తానికి భారీ తారాగణం, అదిరిపోయే యాక్షన్ ఎలిమెంట్స్, విలేజ్ బ్యాక్‌డ్రాప్ స్టోరీతో తెరకెక్కుతున్న ‘రౌడీ జనార్దన’ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులను సృష్టిస్తుందో చూడాలి.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223